మానేరు
# జనత®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

30.06.2025
సోమవారం Monday

సంపుటి (Volume): 10
సంచిక (Issue) : 74

పేజీలు : 8
Pages : 8

Published from : Karimnagar

## వింబుల్డన్ నేటి నుంచి

హ్యాట్రిక్‌పై అల్కారజ్ గురి..టాప్ సీడ్‌గా సినర్

25వ గ్రాండ్‌స్లామ్ వేటలో జొకోవిచ్

మహిళల ఫేవరెట్లు గాఫ్, సబలెంక

07



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



# బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు
# తేడా లేదు
## అప్పుడు.. ఇప్పుడూ దోపిడీయే

అప్పుడు కుటుంబం కోసం కేసీఆర్ దోచుకున్నారు
ఇప్పుడు ఢిల్లీకి మూటలు పంపేలా రేవంత్ పాలన
రాష్ట్రాన్ని ఏటీఎంలా మార్చేశారు
ఆ రెండు పార్టీల పని అయిపోయింది .
ఇక్కడ అధికారంలోకి వచ్చేది మేమే
ఆ లక్ష్యంతోనే పనిచేస్తున్నాం
నిజామాబాద్‌లో జాతీయ పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభోత్సవంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా



**జనతా న్యూస్, నిజామాబాద్ :** తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలోను, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజాధనం దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతోందని, ఈ విషయంలో పదేళ్లు పాలించిన భారత రాష్ట్ర సమితి (భారాస)కు, గడిచిన పద్దెనిమిది నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్కు ఏమా త్రం తేడా లేదని భారతీయ జనతా పార్టీ అగ్రనేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆరోపించారు. ఆదివారం నిజామాబాద్లో నిర్వహించిన "రైతు సమ్మేళన సభ"


మిగతా 2 లో

## నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలి

మార్చిలోగా మావోయిస్టు ఉద్యమం అంతం
నరహంతకులను వదిలిపెట్టం
ఆయుధాలు వీడి లొంగిపోవాల్సిందే
నిజామాబాద్ సభలో అమిత్ షా

# చీకటికాలం ముగిసింది.. మంచిరోజులొచ్చాయ్
## నాడు ఎమర్జెన్సీ... నేడు అచ్ఛేదిన్

ట్రకోమా రహిత భారత్..
ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి
ఇది మన ఆరోగ్య కార్యకర్తల విజయం
శుభాంశు రోదసియాత్రతో కొత్త చరిత్ర
మన సామాజిక భద్రత పథకాలు భేష్
అమర్ నాథ్ యాత్ర విజయవంతం కావాలి.
మన్ కీ బాత్లో ప్రధాని మోడీ



భారతదేశాన్ని ట్రకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) ప్రకటించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఇది మనకెంతో శుభసందేశ మన్నారు. ఒకప్పుడు మన దేశంలోని అనేక ప్రాంతాలలోకంటే వ్యాధి అయిన ట్రకోమా సర్వసాధారణంగా ఉండేదని, అయి తే, ట్రకోమాను నిర్మూలించాలని నిర్ణయించుకుని ఆ మేరకు లక్ష్యాలు పెట్టుకుని పనిచేసి పారద్రోలామని చెప్పారు.

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి నియామకానికి
## నోటిఫికేషన్ విడుదల

నేడు నామినేషన్ల స్వీకరణ.. రేపు ఎన్నిక.. ఫలితం
ఎన్నికల పరిశీలకురాలిగా శోభ కరంద్లజే





## తెలంగాణలో మెడికోలకు స్టైఫండ్ పెంపు

15 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ
నేటి బంద్ విరమణ..
జూడాల ప్రకటన
16వేలమంది తాత్కాలిక సిబ్బంది సేవలు మరో ఏడాది పొడిగింపు
ప్రభుత్వం నిర్ణయం

.. వివరాలు 2లో

# కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు
## బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే విమర్శలతో సరి

రేవంత్ ప్రభుత్వం ఢిల్లీకి ఏటీఎం అంటే చాలదు ..
చర్యలు తీసుకోవాల్సిందే
బీజేపీ ఎంపీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
బనకచర్లను కేంద్రం అడ్డుకోవాలి
అమిత్ షా వ్యాఖ్యలపై కేటీఆర్

03





## 4వ హైదరాబాద్‌కు ఖర్గే రాక

- 15 వేల మంది గ్రామ స్థాయి కమిటీ సభ్యులతో సభ
- ఎల్బీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు
- హైదరాబాద్ కాంగ్రెస్ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నిలుస్తాం.. గెలుస్తాం

04

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
## సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్

రాజకీయాల కోసం ఇష్టారీతిన మాట్లాడొచ్చా?
మెట్రో రెండోదశ డీపీఆర్ ఇచ్చి వారమే అయింది
ఇంతలోనే విమర్శలు అర్థరహితమని మండిపాటు
తెలంగాణ ప్రజల కోసమే పనిచేస్తున్నాం
రేవంత్ కోసమో.. కాంగ్రెస్ కోసమో కాదని స్పష్టీకరణ



02



## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం

జాగ్రత్త: కేంద్రం హెచ్చరిక

.. వివరాలు 4లో

## ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ కేంద్రంగా జోన్లు

జాతీయ సగటుకు 6 రెట్లు రాష్ట్ర సీఏజీఆర్
పరిశ్రమలు పోతున్నాయని విషప్రచారం
3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
ఐటీఈఎక్స్ ముగింపు వేడుకల్లో
ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

03



## కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం

సాగునీటిరంగంపై అవగాహన లేని సీఎం
బీఆర్ఎస్ పై కుట్రలు
ప్రజాకోర్టులో శిక్ష తప్పదు
మాజీమంత్రి జగదీష్ రెడ్డి

02





## మేఘాలయ మర్డర్ కేసులో మరో ట్విస్ట్

.. వివరాలు 4లో

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 30 జూన్ 2025


# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

**సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్:**

**రాజకీయాల కోసం ఇష్టారీతిన మాట్లాడొచ్చా?**

**మెట్రో రెండోదశ డీపీఆర్ ఇచ్చి వారమే అయింది**

**సాధ్యాసాధ్యాలను కేంద్రం పరిశీలిస్తోంది**

**ఇంతలోనే విమర్శలు అర్థరహితమని మండిపాటు**

**తెలంగాణ ప్రజల కోసమే పనిచేస్తున్నాం**

**రేవంత్ కోసమో.. కాంగ్రెస్ కోసమో కాదని స్పష్టీకరణ**



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా ప్రతిస్పందించారు. రాష్ట్రానికి కేంద్రం సహకరించడం లేదన్న ఆరోపణలను తిప్పికొడుతూ, అభివృద్ధి అంటే ఏమిటో ప్రధాని మోదీని చూసి నేర్చుకోవాలని రేవంత్‌కు సూచించారు. తెలంగాణకు కేంద్రం చేసిన అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి, "మరి నువ్వు సిద్ధమా?" అంటూ రేవంత్ రె%ుఎ%కి సవాల్ విసిరారు. రాజకీయ లబ్ధి కోసం అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని, రేవంత్‌తోపాటు ఆయన మంత్రివర్గ సహచరులు కూడా వాస్తవాలను విస్మరించారని విమర్శించారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. నోటిఫికేషన్ ఈ రోజు వెలువడుతుందని, సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారని, మంగళవారం కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటిస్తామని చెప్పారు. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా సునీల్ బన్సల్, శోభా కర్లందాజ్లే రాష్ట్రానికి రాబోతున్నారని వివరించారు. పసుపు బోర్డు ప్రారంభం, మెట్రో ప్రాజెక్టుపై కూడా ఆయన వ్యాఖ్యానించారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ప్రారంభిస్తున్నామన్నారు. మెట్రో ప్రాజెక్ట్ డీపీఆర్ ను కేంద్రం పరిశీలిస్తోందని, సాధ్యాసాధ్యాలపై త్వరలో స్పష్టత వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం మాత్రమే పనిచేస్తామని, సీఎం రేవంత్ లేదా కాంగ్రెస్ పార్టీ కోసం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రైతును రారాజు చేయాలనేది మోదీ నినాదం: బండి సంజయ్



**నిజామాబాద్:** నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కేంద్ర మంత్రి బండి సంజయ్‌అన్నారు. నిజామాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన తర్వాత స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన రైతు సమ్మేళన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "పసుపు బోర్డు కోసం నిజామాబాద్ రైతులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఢిల్లీలో పసుపు అర్వింద్ అని పిలుస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షా ఆదేశాలతోనే నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. అంతేకాకుండా, జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్ వ్యక్తిని నియమించాం," అని బండి సంజయ్ తెలిపారు. రైతును రాజుగా చూడడమే కాదు, రారాజుగా చేయాలన్నది మోదీ నినాదమని పేర్కొన్నారు. రైతులంతా మోదీ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ, బలంగా నిలవాలని కోరారు. "తెలంగాణలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి," అని బండి సంజయ్ రైతులను అభ్యర్థించారు.

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి నియామకానికి

# నోటిఫికేషన్ విడుదల

**నేడు నామినేషన్ల స్వీకరణ... రేపు ఎన్నిక.. ఫలితం**

**ఎన్నికల పరిశీలకురాలిగా శోభ కరంద్లజే**

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ శనివారం అధికారికంగా విడుదలైంది. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరగనున్న ఈ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇవ్వనున్నారు. అవసరమైతే అదే రోజు రాత్రి లేదా మరుసటి రోజు ఎన్నికలు నిర్వహించబడతాయని సమాచారం. అయితే, కొత్త రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియకు సంబంధించి మంగళవారం నిర్ణయాత్మక ప్రకటన చేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పార్టీ వ్యవస్థాగతంగా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర రిటర్నింగ్ అధికారిగా కేంద్రమంత్రి శోభా కరంద్లాజే నియమించబడారు. సోమవారం ఆమె రాష్ట్రానికి వచ్చి నామినేషన్ల పరిశీలన, స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. పార్టీ శ్రేణులలో ఇప్పటికే ఏకగ్రీవం చేసుకోవాలని విస్తృతంగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా, కేంద్ర నాయకత్వం సమ్మతించిన అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునేలా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కొత్త అధ్యక్షుడి నేతృత్వంలో పార్టీ ముందుకు వెళ్లాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఇప్పటికే రాష్ట్రంలో రాజకీయ వేడి పెరుగుతున్న నేపథ్యంలో, బీజేపీ అధ్యక్షుడి నియామకం మరింత కీలకంగా మారింది. కొత్త అధ్యక్షుడి ప్రకటనతో పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం, జోష్ నెలకొనే అవకాశం కనిపిస్తోంది.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు తేడా లేదు

మొదటి పేజీ తరువాయి

వేదికగా ఆయన మాట్లాడారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ భారీగా దోచేసి దాచేశారని ఆరోపించారు. ఇప్పుడు రేవంత్ సర్కారు ఢిల్లీకి మూటలు పంపిస్తోందని, మంచి పాలన వస్తుందని నమ్మిన ప్రజలకు టోకరా పెట్టి దోచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని ఏటీఎంలా మార్చేశారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి రావడం అవశ్యమని స్పష్టం చేశారు. మేమంతా అదే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. తాజా పరిణామాలు, ప్రజాభిప్రాయాన్ని బట్టి చూస్తే, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మీద కాషాయం రెపరెపలాడుతుందన్న నమ్మకం తనకు కుదిరిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు పార్లమెంటు సభ్యుడు అరవింద్ నిజామాబాద్కు పసుపు బోర్డును సాధించారని అమిత్ షా చెప్పారు. జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని నిజామాబాద్లోనే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ పసుపుబోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ బీఆర్ఎస్. కాంగ్రెస్లపై విమర్శలు గుప్పించారు. అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

**ఆ రెండు పార్టీల పని అయిపోయింది**

గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అందుకు ర-ుజువులున్నాయని కేంద్ర మంత్రి అమిత్ షా ఆరోపణలు చేశారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భారీ అవినీతి జరిగిందని పేర్కొన్నారు. గత కొంత కాలంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి ఏటీఎంలా మారిందన్న ఆయన ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పని అయి-ుపోయిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం మారినా.. అవినీతి మాత్రం తగ్గలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. వాస్తవాలను గమనిస్తున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని, ఇక ఏ ఎన్నికలు వచ్చినా పార్టీదే పైచేయి ఇచ్చారంటే తప్పరని, కొడిగా అలస్యమయినా తమకుండా నిరవేరుస్తారని అమిత్ షా చెప్పారు. నిజామాబాద్ రైతులు పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని గత నాలుగు దశాబ్దాలుగా ఉద్యమాలు నిర్వహించినా పలితం కనిపించడం. లేదన్నారు. ఇది నిజామాబాద మునుపు రైతులకు తిరుగులేదని. ప్రపంచమంతా ఇక్కడి పసుపతి ఎగుమతి అవుతుందని అమిత్ షా ఆకాంక్షించారు. ఇక నిజామాబాద్ లోనే ఆకానిక్ లిమిటెడ్, భారర్ ఎక్స్పుర్టు లిమిటెడ్ కూడా ఏర్పాటవుతున్నాయని రైతుల మధ్య ప్రకటించారు. భారత్ ఎక్స్ పోరులిమిబడిలో నిజామాబాను అమెరికా యూరప్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుందని అమిత్ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచమంతా ఇక్కడి పసుపతి ఎగుమతి అవుతుందని అమిత్ షా ఆకాంక్షించారు. నిజామాబాద్లోనే ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్పోర్టు లిమిటెడ్ కూడా ఏర్పాటవుతున్నాయని రైతుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. భారత్ ఎక్స్ పోర్టు లిమిటెడ్తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.

**కగార్‌పై వెనక్కు తగ్గం**

దేశ అంతర్గత భద్రతకు ముప్పు తెస్తున్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో ఏరి పారేస్తుంటే.. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాట్లు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కూడా వ్యతిరేకిస్తుండడం గర్హనీయమని అమితో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి పరిస్థితిని చూస్తుంటే మావోయిస్టులకు తెలంగాణాలో ఆశ్రయం ఇస్తున్నారేమోనన్న అనుమానం కలుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. అయినప్పటికీ కేంద్రం వెనక్కి తగ్గబోదని పునరుద్ఘాటించారు. అణుబాంబు బూచీని చూపి భారత్ను భయపెట్టాలని చూసిన పాకిస్తాను మోకాళ్లపై నుంచోబెట్టేలా భారత సైన్యం టెరరిస్టుల స్థావరాల్లోకి చొరబడి ఎటాక్ చేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 2014లో మోడీ భారత ప్రధాని అయ్యాక, దేశ రక్షణ విషయంలో ఫోకస్ పెట్టాడన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాకముందు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండగా పాకిస్తాన్ టెర్రరిస్టులు వచ్చి దాడులు చేసేవారు.. దర్జాగా పారిపోయేవారని అమిత్ షా అన్నారు. పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ ఎవరూ అడిగే వారు, అడ్డుకునే వారే లేకపోయారన్నారు. కానీ, ఎప్పుడైతే దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని అమిత్ షా అన్నారు. ఎవరెన్ని చెప్పినా.. కేంద్ర ప్రభుత్వం తన లక్ష్యం నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని, ఇకపై శాంతి చర్చలకు ఏమాత్రం అవకాశం ఉ ండబోదనికేంద్రహోంమంత్రి స్పష్టం చేశారు. నక్సలిజాన్ని అంతం చేయడమే మా లక్ష్యమనీ, నరహంతకులుగా మారుతున్న మావోయిస్టులను ఇక వదిలిపెట్టబోమని తెగేసి చెప్పారు. 2026 మార్చి నాటి అంతం చేసి తీరుతామని హెచ్చరించారు. దేశాన్ని పట్టి పీడిస్తున చీడను వదిలిస్తామని స్పష్టం చేశారు.-

**ఆయుధాలు ధరించిన వారితో చర్చల్లేవ్**

ఆదివాసీలను, పోలీసుల, సురక్ష దళాలను చంపిన నక్సలైట్లను చంపకుండా వదిలేయాలా? కాంగ్రెస్ చెప్పినట్లుగా చేతిలో ఆయుధాలు ధరించిన వారితో కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో చర్చలు జరపదని అమిత్ షా తేల్చిచెప్పారు. ఆయుధాలు వదలండి.. లొంగిపొండన్నారు. ఆయుధాలు వదిలేసి, లొంగిపోయి మెయిన్ స్ట్రీమ్ లోకి వచ్చిన నక్సలైట్లు ఒక రాష్ట్రంలో ఎన్నికల్లో కూడా పోటీ చేశారన్న విషయాన్ని అమిత్ షా గుర్తు చేశారు. 2500 మందికి పైగా నక్సలైట్లు ఏడాదిన్నర కాలంలో లొంగిపోయారన్నారు. ఆయుధాలు ధరించి చర్చల విషయం మాట్లాడితే వారితో ఎలాంటి చర్చలుండవని అమిత్ షా తెగేసి చెప్పారు. నక్సలైట్ల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఆదివాసీలు పోలీసులు, సురక్షదళాల కుటుంబాలకు ఏం జవాబు చెపుతారని అన్నారు. ఇన్నేళ్ల పాటు ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధిని నిరోధించారని అన్నారు. దీనికేం సమాధానం చెబుతారని అమిత్ షా ప్రశ్నించారు. దేశంలోని నక్సలైట్లకు ఇకపై తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆశ్రయం ఇస్తుందేమోననే భయం కూడా నాకుందని అమిత్ షా షా అన్నారు. అయినప్పటికీ, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉ ందోనీ, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అమిత్ షా అన్నారు.

**ఉగ్రవాదంపై ఉక్కుపాదం**

మోడీ ప్రభుత్వంలో గడిచిన పదేళ్లలో పూరీలో, పుల్వామాలో, పెహల్గామ్లో అతి పెద్ద ఎటాక్లు జరిపిందన్నారు. పూరీలో సర్జికల్ స్ట్రయిక్, పుల్వామాలో ఎయిర్ స్ట్రయిక్లు చేసిందన్నారు. ఇక పెహల్గామ్లో నైతే పాకిస్తాన్లోని టెర్రరిస్టుల స్థావరాల్లోకి చొరబడి ఎటాక్ చేసిందన్నారు. పెహల్గామ్ ఎటాక్ తర్వాత మోడీ పాకిస్తాన్కు గుణపాఠం నేర్పుతామని అంటే, పాకిస్తాన్ అణుబాంబు పేరు చెప్పి భయపెట్టాలని చూసిందన్నారు. ఇది ఇది లి ఏమీ కాదని కాంగ్రెస్ అనుకుంది. కానీ, భారత సైన్యం టెర్రరిస్టుల హెడ్ క్వార్టర్ని లేపేసి దేశం సత్తాను పరిచయం చేశారన్నారు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏదో ఒక రకంగా సాక్ష్యాలు కావాలంటూ ప్రశ్నిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇండియాకు నిద్ర లేకుండా చేస్తామన్న పాకిస్తాన్ టెర్రరిస్టుల హెడ్ క్వార్టర్ను మన బహదూర్ సైన్యం తీపిసిందన్నారు. ఇప్పుడు పాకిస్తాన్ భయంతో వణికిపోతోందని, ఈ విషయాన్ని రాహుల్ బాబా గుర్తించాలంటూ ఈ సందర్భంగా కేంద్రమంత్రి అమిత్ షా నిజామాబాద్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సైటైర్లు వేశారు.



# నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలి

**మార్చిలోగా మావోయిస్టు ఉద్యమం అంతం**

**నరహంతకులను వదిలిపెట్టం**

**ఆయుధాలు వీడి లొంగిపోవాల్సిందే**

**కగార్ను కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు**

**వద్దంటున్నాయో చెప్పాలి**

**నిజామాబాద్ సభలో అమిత్ షా**

**నిజామాబాద్:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిజామాబాద్‌లో పసుపు బోర్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా రైతులు ఎదురుచూస్తున్న కలను ప్రధానమంత్రి మోదీ నెరవేర్చారని అన్నారు. రాష్ట్ర బీజేపీ ఎంపీల కృషి వల్లే పసుపు బోర్డు నిజామాబాద్‌కు వచ్చిందని చెప్పారు. దీంతో నిజామాబాద్ పసుపు ప్రపంచ మార్కెట్‌లోకి వెళ్లి, ధరలు పెరిగి, వ్యాపారాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు. అలాగే, మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్స్ ఆఫీస్ కూడా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసి, పసుపును వివిధ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. అమిత్ షా ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, పహల్గాం ఘటనకు ప్రతీకారంగా పాకిస్థాన్ మూకలకు బుద్ధి చెప్పామన్నారు. నక్సల్స్ ఆయుధాలను పక్కన పెట్టి లొంగిపోవాలని సూచించారు. ఆయుధాలు పట్టిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నక్సల్స్‌కు మద్దతుగా మాట్లాడే వారు, వారి బాధిత కుటుంబాల పరిస్థితిని చూడాలని అన్నారు. 2026 మార్చి వరకు నక్సల్స్‌ను పూర్తిగా నిర్మూలిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో అవినీతి గురించి మాట్లాడుతూ, తెలంగాణ గతంలో కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా ఉండేదని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కింద మారిందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే మాత్రమే అవినీతి నిర్మూలిస్తామని స్పష్టం చేశారు.

## తెలంగాణలో మెడికోలకు

# స్టైఫండ్ పెంపు

**15 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**నేటి బంద్ విరమణ.. జూడాల ప్రకటన**

**16వేలమంది తాత్కాలిక సిబ్బంది సేవలు మరో ఏడాది పొడిగింపు : ప్రభుత్వం నిర్ణయం**



**హైదరాబాద్:** తెలంగాణలో వైద్య విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలో మెడికల్, డెంటల్ విద్యార్థులకు స్టైఫండ్‌ను 15 శాతం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల గౌరవ వేతనాన్ని కూడా పెంచాలని నిర్ణయించింది. తాజా పెంపుతో ఇంటర్న్‌లకు నెలకు ₹29,792 స్టైఫండ్ లభించనుంది. పీజీ డాక్టర్లకు ఫస్ట్ ఇయర్‌లో ₹67,032, సెకండ్ ఇయర్‌లో ₹70,757, ఫైనల్ ఇయర్‌లో ₹74,782 గౌరవ వేతనం అందించనున్నారు. ఈ నిర్ణయం వల్ల వైద్య విద్యార్థుల ఆర్థిక భారం కొంత తగ్గుతుందని, బోధనాస్పద విధుల్లో మరింత ప్రోత్సాహం కలుగుతుందని ఆరోగ్య శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

# ఫలించిన 60 ఏళ్ల పోరాటం

**ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణల తొలగింపు**




**హైదరాబాద్:** హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో 60 ఏళ్లుగా కొనసాగుతున్న పోరాటం విజయవంతమైంది. మధురానగర్ మెట్రో స్టేషన్ సమీపంలోని సాయి సారధినగర్‌లో పార్క్‌గా కేటాయించబడిన 1,533 గజాల భూమిని ఆక్రమణల నుంచి తొలగిస్తూ హైడ్రా అధికారులు కీలక చర్య చేపట్టారు. 1961లో సాయి సారధినగర్ లేఅవుట్ ఏర్పాటు చేసినప్పుడు, 5 ఎకరాల విస్తీర్ణంలో 35 ప్లాట్లను రూపొందించారు. ఇందులో 1,533 గజాలను పార్క్ కోసం earmark చేశారు. అయితే లేఅవుట్ డెవలపర్ నారాయణ ప్రసాద్ వారసులు ఈ స్థలంలో షెడ్లు వేసి, అక్రమంగా ఇంటి నంబర్ కూడా పొందగలిగారు. కాలనీవాసులు జీహెచ్‌ఎంసీకి పలు సార్లు ఫిర్యాదు చేసినా, విస్తృతంగా పట్టించుకోలేదు. తుదకు సాయి సారధినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి విచారణకు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వివిధ శాఖలతో కలిసి హైడ్రా అధికారులు సమగ్రంగా విచారించి, ఆదివారం ఆక్రమణల తొలగింపు చేపట్టారు. దీంతో 1,533 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ తిరిగి అందుబాటులోకి వచ్చింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పార్క్‌ను తిరిగి పొందిన కుల ఆనందానికి అవధుల్లేవు. 60 ఏళ్ల పోరాటం ఫలితమిచ్చినందుకు హైడ్రా అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు

**బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే విమర్శలతో సరి**

**రేవంత్ ప్రభుత్వం ఢిల్లీకి ఏటీఎం అంటే**

**చాలదు .. చర్యలు తీసుకోవాల్సిందే**

**ఇక్కడ ఆరోపణలు.. ఢిల్లీకి వెళ్లాక విస్మరణ**

**బీజేపీ ఎంపీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు**

**బనకచర్లను కేంద్రం అడ్డుకోవాలి**

**అమిత్ షా వ్యాఖ్యలపై కేటీఆర్**



హైదరాబాద్ : చిత్త శుద్ధి ఉంటే కపట నాటకాలను కట్టి పెట్టి పెట్టి రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కాంగ్రెస్ పాలకుల అవినీతిపై విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్ ఆర్ పన్నులు వసూలు చేస్తున్నారని ప్రధాని ఆరోపించారే కానీ విచారణకుఎందుకు ఆదేశించలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీ బీజేపీ నేతలు తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పాలకులపై చేస్తున్న ఆరోపణలు ఢిల్లీకి వెళ్లగానే మర్చి పోతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ లోని రేవంత్ రెడ్డి సర్కార్ ఢిల్లీలోని కాంగ్రెస్ నాయకులకు ఏటీఎం గా మారిందని కేంద్ర హెూంశాఖ మంత్రిచేసిన ఆరోపణలపై ఎందుకు విచారణకు ఆదేశించడంలేదని నిలదీశారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ను ఒంటరి గా ఎదుర్కొనలేక రేవంత్ను బీజేపీ పావుగా వాడుకుంటున్న మాట వాస్తవం కాదాని బీజేపీని ప్రశ్నించారు. గతంలో దేశ ప్రధాని మోడీ వచ్చినప్పుడు, ఏకంగా రాహుల్ రేవంత్ కలిసి ఆర్.ఆర్. టాక్స్ పేరిట దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు... కానీ దర్యాప్తునకు మాత్రం నేటికీ ఆదేశించలేదు. దేశ ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి హెూదాలో అమిత్ షా తెలంగాణకు వచ్చికేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా అని నిలదీశారు. పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్న రేవంత్ రెడ్డి అక్రమాలకు కేంద్ర అడ్డుకట్ట ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. తీసుకురాని బీజేపీ ఎంపీలు ధాన్యం దిగుబడిలో పంజాబ్నీ తలదన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలకపాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్టకరం. ఎనిమిది మంది విజేపీ ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వకుండా, కనీసం ఒక్క ఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమ నిస్తూనే ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేమిటని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కనీసం సొంత భవనం కూడా కట్టకుండా కేసీఆర్ నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనాని ప్రశ్నించారు. అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభిస్తారన్నారు. ఈ జనవరి 14న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హెూటల్ లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్ గా పసుపు బోర్డును ప్రారంభించేశారు. మరోసారి మీరు ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం తో ప్రయోజనమేమి టన్నారు. ఏపీ ప్రభుత్వం చేపట్టిన బనకచర్లకు చర్లకు కేంద్రం బంగారు బాటలు వేస్తోందని ఆందోళన వ్యక్తి చేశారు.

**బనకచర్లతో తెలంగాణ ఎడారే**

ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టునిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణలోని గోదావరి తీరప్రాంతాలు ఎడారులను తలపిస్తాయని విచారం వ్యక్తం చేశారు. బనకచర్ల నిర్మిస్తే కేంద్రం గోదావరి పరివాహక ప్రాంతంలోని తైలంగాణ రైతుల హక్కులను కాలరాయడమేనని ఆందోళన వ్యక్తంచేశారు. విభజన చట్టం ప్రకారం అడవిబిడ్డలకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు కర్మాగారానికి పాతరేసి, హైదరాబాద్ రూపురేఖలు మార్చే ఇటీఐఆర్ ప్రాజెక్టును కూడా రద్దుచేయడం తెలంగాణ ప్రజలకు కేంద్రం చేసిన ద్రోహంకాదాని నిందిశారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్వహణ భాద్యతలు ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలకు స్వస్తిపలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడుగడుగునా తెలంగాణ వ్యతిరేడ్డిగా వ్యవహరిస్తున్న బీజేపీ ఈ రాష్ట్రంలో ఎప్పటికీ అధికారంలోకి వచ్చే అవకాశాలే లేవన కేటీఆర్ చెప్పారు

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం

**సాగునీటిరంగంపై అవగాహన లేని సీఎం**

**ఎన్డీఎస్ఏ అనుమతుల కోసం**

**ఎదురుచూస్తూ కూర్చుంటారా?**

**బీఆర్ఎస్ పై కుట్రలు**

**ప్రజాకోర్టులో శిక్ష తప్పదు**

**మాజీమంత్రి జగదీష్ రెడ్డి హెచ్చరిక**



**సూర్యాపేట :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని, సాగునీటి రంగంపై అటు సీఎం రేవంత్ రెడ్డికిగాని, నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గానీ అవగాహనే లేదని మాజీమంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో వారు అజ్ఞానులని విమర్శిం చారు.ల ఆదివారం ఆయన సూర్యాపేటలో మీడియాతో మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫులమైన దన్నారు. సాగునీటి విషయంలో ముఖ్య మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి అజ్ఞానులన్నారు. కాళేశ్వ రాన్ని కట్టి నీళ్లను ఇక్కడిదాకా తీసుకొచ్చిన కేసీఆర్ ను చిత్తమ్ కుమార్ రెడ్డికి సోయి లేకుండా మాట్లాడుతు. న్నాడని, కేసీఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నా దన్నారు. పథకం ప్రకారమే బీఆర్ఎస్పై కుట్రలు జరుగు తున్నాయని, తెలంగాణాను ఆంధ్ర, నుండి విడదీశా రనే అక్కసుతోనే కేసీఆర్ పై కుతం త్రాలు పన్నుతున్నా రని, అటువంటి శత్రువులకు ప్రజా కోర్టులో శిక్షలు తప్ప వని మాజీమంత్రి జగదీష్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్ పై మీడియా ముసుగులో ప్రభుత్వం జసత్య ప్రచారాలు చేస్తుండంటూ కాంగ్రెస్ పైమండిపడ్డారు. మీడియా ముసుగులో కొందరు స్లాటర్ హౌస్ లు నడుపుతున్నాడని మాజీ మంత్రి ఆరోపించారు. ఒకటి రెండు మీడియాల్లో జేసీఆర్, కేటీఆర్ వ్యక్తిత్వాలను హననం చేసే దాడులు జరుగుతున్నాయని, ఆటు వంటి దాడులను కేసీఆర్ అభిమానులు చూస్తూ ఊరు కోరన్నారు. పథకం ప్రకారమే బీఆర్ఎస్ పై దుర్మార్గానికి పాల్పడుతున్నారని, తమను ఇబ్బందిపెట్టే వారిని ఎవ్వరిని వదిలిపెట్ట బోమని హెచ్చరించారు. చంద్రబాబు, రేవంత్ లను చూసి మురుస్తున్న వారిని భవిష్యత్తులో ఎవ్వరూ కాపాడలేరని అన్నారు.

ఉత్తమ్ మాటలు చూస్తే నీళ్లు తెచ్చే పరిస్థితి లేదు మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి మాటలు చూస్తే సొంత జిల్లాకు నీళ్లు తెచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. సూర్యాపేట జిల్లాలో కరువు పరిస్థితులు భకనిపిస్తున్నా యని, వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయని, అన్న దాతలు అప్పులపాలైతున్నారని ఆవేదన చెందారు. ఏ రాష్ట్రం కూడా ఎన్టీ ఎస్ ఏ అనుమతుల కోసం ఎదురు చూడదని, రైతులను గోస పెట్టి.. తాము మాత్రం సుఖ పడుతామంటే కుదరదన్నారు. రాజకీయ. డ్రామాలు లపి వెంటనే కన్నేపల్లి పంపులు ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. ఇరనైనా కేసీఆర్ పై ఏదుపు అవి అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదస్ హితవు పలికారు.

**దాడి కాదు. పై ప్రేలాపనలు సహించబోమ నిరసన మాత్రమే**

మీడియా అసత్య ప్రచారాలను చేయాల్సిన అవ సరం లేదని, రాజకీయ పార్టీలుగా తాము తేల్చుకుం టామన్నారు. తమ పిటిషన్ల పై పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించి తమ పైనే తప్పుడు కేసులు పెడుతున్నారని ఆవేదన చెందారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన జేసీఆర్ న్నారు. ఉద్యమం నుంచి వచ్చి నోళ్లం కేసులకు భయపడతామా అంటూ ప్రశ్నించారు. ఓ న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి చేశారని ముసలి కన్నీరు కారుస్తున్నారని, కేసీఆర్, రేటీఆర్ పై అక్కసుతో అదేపనిగా పెట్టుకొని దాడులు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. మీ చేతుల్లో ఆయుధాలతో దాడులు చేయాలనుకుంటే కేసీఆర్ అభిమానులు లక్షలాదిమంది చూస్తూ కూర్చోరని, వాళ్ల దేతిలోని ఆయుధాలకు వాళ్లు కూడా పని చెప్తారన్నారు. అక్కడ జరిగింది దాడి కాదని, నిరసన మాత్రమే అని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. మీడియా ముసుగులో ఉన్న కొందరు ఇష్టం వచ్చిన బూతులు మాట్లాడితే ఎవరూ సహించరని జగదీష్ రెడ్డి అన్నారు. సంవత్సరకాలంగా కొందరు చెండా గాళ్లు ప్రభుత్వాన్ని పాలిస్తున్నారని, వాళ్ళను అడ్డం పెట్టు కుని నడుపుతున్న స్లాటర్ హౌసులను వదిలి పెట్టబోమన్నారు మీడియా ముసుగులో దాచుకోవా లని అనుకుంటున్నారేమో బిన్ లాడెన్ లాగా ఎక్కడ దాక్కొన్నా పట్టుకుని పని చెబుతామని హెచ్చరిం. చారు. కేసీఆర్ ది మొదటినుంచి గొప్ప క్షమాగుణ మని, ఈ విషయంలో ఆయన క్షమించినా, రాము క్షమించబోమన్నారు.

## రాష్ట్రంలో 4 వెడ్డింగ్ డెస్టినేషన్లు

**అభివృద్ధి చేయనున్న పర్యాటక శాఖ**

**నిజాంసాగర్, నాగార్జునసాగర్,బస్వాపూర్, సోమశిల ప్రాంతాల్లో..**

**హైదరాబాద్, జూన్ 29 :** ప్రకృతి అందాలు, ఆధునిక వసతులు, అలంకరణల మధ్య రాచఠీవీతో అద్భుతమైన మధుర జ్ఞాపకాలను మూటగట్టే డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దేశంలో ఆదరణ పెరుగుతోంది. రాష్ట్రంలోని సంపన్నులు తమ కుటుంబంలో ఇలాంటి వివాహ వేడుకల కోసం రాజస్థాన్, జైపూర్, గోవా, కేరళ తదితర ప్రాంతాలను ఎంపిక చేసుకుంటున్నారు. ఇందుకు కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నారు. ఇక నుంచి వారు దూర ప్రాంతాలకు వెళ్లి అనవసర వ్యయ ప్రయాసలు పడకుండా రాష్ట్రంలోనే తమ అభిరుచికి అనుగుణంగా, అత్యంత ఆర్భాటంగా పెళ్లిళ్లు, పేరంటాలు, విందులు, వినోదాల వేడుకలు నిర్వహించుకునే అవకాశాన్ని పర్యాటక శాఖ కల్పించబోతోంది. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో అలాంటి వెడ్డింగ్ డెస్టినేషన్‌లను అభివృద్ధి చేసేందుకు సమాయత్తమవుతోంది. ఆధునిక విలాసాలు, ప్రపంచశ్రేణి ప్రమాణాలతో వీటిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పర్యాటక పాలసీ మేరకు హైదరాబాద్ నుంచి రాకపోకలకు సులువుగా ఉన్న ఆహ్లాదకరమైన ప్రాంతాల్లో వెడ్డింగ్ డిస్టినేషన్‌లను ఏర్పాటు చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సభలు, సమావేశాలు, చర్చాగోష్ఠులు, వర్క్‌షాప్‌లు నిర్వహించే అవకాశాలను పరిగణనలోకి తీసుకుని అధికారులు పలు ప్రాంతాలను పరిశీలించారు. ప్రాథమికంగా కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లా బస్వాపూర్, నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రాజెక్టు సమీపాన, నాగర్ కర్నూల్ జిల్లాలోని కృష్ణా-తుంగభద్ర నదీతీరమైన సోమశిల ప్రాంతాల్లో ఈ వెడ్డింగ్ డెస్టినేషన్‌ల అభివృద్ధి కోసం అవసరమైన స్థలాలను గుర్తించారు. ఐదేళ్లలో పర్యాటక రంగంలో సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే ప్రధాన లక్ష్యంతో రూపొందించిన ప్రతిపాదనల్లో వెడ్డింగ్ డెస్టినేషన్‌ల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించనున్నారు.


Telangana
HEART OF THE DECCAN




## ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ కేంద్రంగా జోన్లు

**జాతీయ సగటుకు 6 రెట్లు రాష్ట్ర సీఎంజీఆర్**

**పరిశ్రమలు పోతున్నాయని కొందరు విషప్రచారం చేస్తున్నారు**

**3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం**

**ఐఐటీఈఎక్స్ ముగింపు వేడుకల్లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, జూన్ 29 :** 'మేకిన్ ఇండియా' (భారత్‌లో తయారీ) కాదు.. 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' (తెలంగాణలో ఆవిష్కరించండి) అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ నినాదం, లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణను 'ఇన్నోవేషన్ హబ్'గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆదివారం హైటెక్స్‌లో తెలంగాణ చాంబర్స్ ఆఫ్ ఆప్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో (ఐఐటీఈఎక్స్)- 2025' ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తెలంగాణ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) కంపౌండ్ మంత్లీ గ్రోత్ రేటు(సీఎంజీఆర్) 2.9 శాతంగా ఉండగా, జాతీయ సగటు 0.52 శాతం మాత్రమేనన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో ఆరు రెట్లు అధికంగా నమోదైందన్నారు. 2024-25లో రాష్ట్ర పారిశామ్రిక ఉత్పత్తులు, సేవల విలువ (జీఎసవీఏ) రూ.2.77 లక్షల కోట్లకు చేరిందని, ఇంధన వినియోగంలో 15.6 శాతం, జీఎస్టీ వసూళ్లలో 9.8 శాతం, పేరోల్ ఎన్‌రోల్‌మెంట్స్‌లో 13.9 శాతం వృద్ధి రేటు నమోదైందని తెలిపారు. తెలంగాణ నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ కొందరూ విషప్రచారం చేస్తున్నారని శ్రీధర్ బాబు మండిపడ్డారు. 'ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చాం. ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కొత్తగా 150 కొత్త ప్రాజెక్టులు మొదలయ్యాయి. 51 వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయ'ని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, లైఫ్ సైన్సెస్ సిటీ, గ్రీన్ ఇండస్ట్రియల్ కారిడార్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల టెక్నాలజీ, సర్వీసెస్ జోన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ జోన్, ఆర్ఆర్ఆర్ బయట వ్యవసాయ, గ్రామీణ ఇన్నోవేషన్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. తాము అయిదేళ్ల కోసం ప్రణాళికలు రూపొందించడం లేదని. రాబోయే తరాల కోసం ఆలోచిస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా అడుగులు వేస్తున్నాం. గత 18 నెలల్లో కొత్తగా 15 వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎసఎంఈలు) ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఎంఎసఎంఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఉత్తమ పారిశ్రామికవేత్తలకు మంత్రి పురస్కారాలు అందించారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేష్ కుమార్ సింఘాల్, సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్. రవికుమార్, ఉపాధ్యక్షుడు కేకే మహేశ్వరి, ఐఐటీఈఎక్స్ 2025 కన్వీనర్ విమలేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## 4వ హైదరాబాద్‌కు ఖర్గే రాక

**15 వేల మంది గ్రామ స్థాయి కమిటీ సభ్యులతో సభ**

**ఎస్టీ స్టేడియంలో భారీ ఏర్పాట్లు ఇప్పటి నుంచే ఋంలోకి వెళ్లండి.**

**హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నిలుస్తాం.. గెలుస్తాం**

**హైదరాబాద్ :** నగరంలోని జూబ్లీ హిల్స్ శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని, అంతేగాక విజయబావుటా ఎగురవేస్తుందని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. విజయం కోసం ఇప్పటి నుంచే నియోజకవర్గంలో క్షేత్ర స్థాయి నుంచి కార్యకర్తలు, నాయకులు పర్యటనలు జరపాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకువెళ్లి వివరించాలని సూచించారు. ఆదివారం గాంధీ భవన్ లో హైదరాబాద్ జిల్లాకాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇంచార్జీమంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, పీపీసీ మాజీ అధ్యక్షుడు విహన్మంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, నాంపల్లినేత ఫిరోజ్ ఖాన్, కార్పొరేషన్ చైర్మన్లు మెట్టుసాయికుమార్, దీపక్ జాన్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్రెడ్డి కార్పోరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలని, మేయర్ స్థానం కాంగ్రెస్ పార్టీకైవసం చేసుకోవాలని చెప్పారు. నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి ముఖ్య నేతలు ఐర్స్ సభలో పాల్గొనాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం కష్టపడుతున్న వారికి నామినేటెడ్ పోస్టుల్లో ఎస్ఎస్ యూఐనుంచి పార్టీలో పని చేస్తున్నానని. తన సీనియారిటీ, పార్టీకి అందించిన సేవలను గుర్తించి టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించిందని గుర్వ చేశారు. పార్సీలో రెకమెంటేషన్స్, లాబీ యింగ్ పని చేయదని, క్రమశిక్షణ గల సైనికుల్లా పని చేయండి... పదవులు మీ వద్దకే వస్తాయని హామీ ఇచ్చారు.

**డీఎస్ విగ్రహాన్ని అమితా ఆవిష్కరించడమా?**

దివంగత కాంగ్రెస్ నేత ధర్మపురి శ్రీనివాస్ జీవితాంతం సెక్యులరసుగా ఉన్నారని, ఆయన విగ్రహాన్ని ఫాసిస్టు నేత, కేంద్ర మంత్రి అమితేలో ఆవిష్కరించడంతో ఆయన ఆత్మ క్షోభిస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహాల వ్యక్తంచేశారు. అలాగే, వరంగల్ నేతల వ్యవహారాన్ని క్రమశిక్షణా కమిటీ సీరియస్ గా తీసుకుంటోందని, త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావాన్ని విటిజరులతో చిట్‌చాట్ నిర్వహించారు.

**4న ఖర్గే రాక**

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలై 4 న హైదరాబాద్ రానున్నారని, ఈ సందర్భంగా పీఏసీ సమావేశం . అనంతరం టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరు గుతుందని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామస్థాయి నేతలతో బహిరంగ ఉంటుందని, ఈ సభకు 15,000 మంది గ్రామ కమిటీల సభ్యులు హాజరవుతారని వెల్లడించారు. జై బాపు.., జై భీమ్.., జై సంవిధాన్ కార్య తి క్రమంలో భాగంగా ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు ఉన్న వ్యక్తి డీఎస్ అనీ, తమ పార్టీలోనే రాజకీయ ఓనమాలు దిదుకున్నారని చెప్పారు.డీఎస్ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వమే స్థలం కేటాయించిందని, కాంగ్రెస్ నాయకులకు ఎవరికి కూడా ఆహ్వానం అందలేదని విమర్శించారు. ఆయన బీజేపీలో ఏనాడూ లేడు. కొన్ని కారణాల వల్ల బీఆర్ఎస్లో జాయిన్ అయ్యారు. ఆ తర్వాత మాతృసంస్థలోకి వచ్చారు. జూబ్లీ హిల్స్నీ ఉపఎన్నిక ఎప్పుడు జరిగినా మేమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారుత. మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ విగ్రహం హైదరాబాద్లో లో ఏర్పాటు చేస్తామని మహేష్కుమార్ గౌడ్ చెప్పారు.

# చీకటికాలం ముగిసింది.. మంచిరోజులొచ్చాయ్

**ట్రకోమా రహిత భారత్..**
**ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి**
**ఇది మన ఆరోగ్య కార్యకర్తల విజయం**
**శుభాంశు రోదసియాత్రతో కొత్త చరిత్ర**
**మన సామాజిక భద్రత పథకాలు భేష్**
**అమర్ నాథ్ యాత్ర విజయవంతం కావాలి.**
**మన్ కీ బాత్లో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ :** భారతదేశాన్ని ట్రకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) ప్రకటించిందని ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఇది మనకెంతో శుభసందేశ మన్నారు. ఒకప్పుడు మన దేశంలోని అనేక ప్రాంతాలలోకంటే వ్యాధి అయిన ట్రకోమా సర్వసాధారణంగా ఉండేదని, అయి తే, ట్రకోమాను నిర్మూలించాలని నిర్ణయించుకుని ఆ మేరకు లక్ష్యాలు పెట్టుకుని పనిచేసి పారద్రోలామని చెప్పారు. ఇది మన ఆరోగ్య కార్యకర్తల విజయమని, జల్ జీవన్ మిషన్ దీనికి దోహ దపడిందని వెల్లడించారు. అత్యవసర పరిస్థితి చీకటి రోజులను గుర్తుచేసుకున్న మోడీ.. ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారని, న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకు న్నారని ఆరోపించారు. మీసా కింద ప్రజలను ఏకపక్షంగా అరెస్టు చేశారని, తీవ్రంగా వేధించారని, భావ ప్రకటనా స్వేచ్ఛ ను కూడా రద్దు చేశారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేడియో ప్రసంగ కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్ ఆదివారం ప్రసారమైంది. కార్యక్రమం ప్రారంభంలో యోగా దినోత్సవంపై చర్చించిన ఆయన.. గత 10 ఏళ్లుగా మునుపటి కంటే మరింత గొప్పగా మారుతున్నదని, ఇది ఎందరో ప్రజలు తమ జీవితాల్లో యోగాను భాగం చేసుకోవడా న్ని సూచిస్తుందన్నారు. తెలంగాణ, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాలతో పాటు సాయుధ దళాలు, గిరిజన విద్యార్థులు. దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్న విషయాన్ని ప్రస్తావించా రు. తెలంగాణలో దాదాపు 3,000 మంది దివ్యాంగులు యోగా శిబిరం చేపట్టి.. యోగా ఎలా శక్తివంతమైన సాధికారత సాధ నంగా ఉంటుందో చూపించారని కొనియాడారు. ప్రపంచం లోనే ఎత్తైన చీనాబ్ రైల్వే వంతెన వద్ద హిమాలయవాసులు, ఐటీబీపీ జవాన్ల ధైర్యం, ఆధ్యాత్మిక క్రమశిక్షణను కలగలిపి ప్రదర్శించడం గొప్ప విషయమన్నారు. అంతర్జాతీయ అంత రిక్ష కేంద్రానికి గ్రూప్ కెప్టెన్ శుబాంక్ శుక్లా ప్రయాణం గురించి మాట్లాడుతూ, భారతదేశం కొత్త చరిత్రను లిఖించిందని అన్నాడు. వచ్చే నెల మన్ కీ బాత్ ప్రసంగంలో ఈ మిషన్ గురించి చర్చిస్తానని ఈ సందర్భంగా మోడీ తెలిపారు.

**మన సామాజిక భద్రతా పథకాలు భేష్**

దేశంలో విజయవంతంగా అమలవుతున్న వివిధ సామాజిక భద్రతా పథకాలను ప్రధాని ప్రశంసించారు. ఇవి దశాబ్దం క్రితం 25 కోట్ల మందితో పోలిస్తే 2025 లో 95 కోట్ల మందిని కవర్ చేశాయని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ అయిన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ ఓ) నివేదికను ఉటంకిస్తూ, భారతదేశ జనాభాలో 64 శాతం మంది ఖచ్చితంగా ఏదో ఒక సామాజిక రక్షణ ప్రయోజనాలను పొందుతున్నారని మోడీ తెలిపారు. ఇదే సమయంలో దేశంలో ఊబకాయం పెరిగిపోతున్నదని విచారం వ్యక్తం చేసి న మోడీ.. ఊబకాయాన్ని తగ్గించడానికి నూనె వినియోగాన్ని తగ్గించాలని పౌరులను కోరారు. మేఘాలయ ఎరీ పట్టుకు ప్రశంస మేఘాలయలో ఉత్ప చేస్తున్న ప్రత్యేకమైన క్రూరత్వ రహిత పట్టు రకం 'ఎరీ సిల్క్' ఇటీవల భౌగోళిక గుర్తింపు ట్యాగ్ను పొందిం దని మోడీ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇటువంటి క్రూరత్వ రహిత పట్టు ఉత్పత్తులకు డిమాండ్ ఎ క్కువగా ఉంటోందని, వీటిలో పట్టు పురుగులను చంపడం ఉండదని, ప్రకృ తిపై ఎటు వంటి చెడు ప్రభావం ఉండదన్నారు. అందువల్ల, మేఘాలయంకు చెందిన ఎరీ సిల్క్ ప్రపంచ మార్కెట్కు సరైన ఉత్పత్తి అని ఆయన ప్రశంసించారు.

**అహ్మదాబాద్ సిందూర్ వనం**

పర్యావరణ పరిరక్షణకు సం బంధించి గుజరాత్, మహా రాష్ట్రలలో చేపడుతున్న స్థానిక ప్రయత్నాలను మోడీ ప్రశంస ల్లో ముంచెత్తారు. అహ్మదాబాద్ మున్సిపల్ కమిషన్ అడవుల పెంపక ప్రయత్నాలను ప్రారంభించి.. 10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ సిందూర్ వనం ఆపరేషన్ సిందూర్ వీర జవానకు అంకితం చేయడం గొప్ప విషయమన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలోని పటోడా గ్రామ పంచాయతీ కార్బన్-న్యూట్రల్ గ్రామంగా మార్చే ప్రయత్నంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించడం, మురికినీరు నదిలోకి చేతే ముందు శుద్ధి చేయడం, ఆవు పీడతో అంత్యక్రియలు చేయడం. బూడికను ఉపయోగించి ప్రతి మరణించిన వ్యక్తిపేరు మీద ఒక మొక్కను ఇవన్నీ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేవే అని మోడీ అన్నారు. ప్రతి

## ఒక్కరి జీవితంలో యోగా ఓ భాగం : మోడీ

న్యూఢిల్లీ : యోగాకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతుండటంపై ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపు కున్నాం. యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం అవుతోంది. అనారోగ్య సమస్యలకు యోగా చెక్ పెడుతోంది. శారీరక, మానసిక ఆరోగ్యం యోగా ద్వారా సాధ్యం. యుద్ధాలు సైతం యోగా ద్వారా ఆగిపోతాయని మోదీ అన్నారు. ఈ సారి కూ డా జూన్ 21వ తేదీన, మనదేశంతో పాటు ప్రపంచం నలు మూలల నుండి కోట్లాది మంది అంతర్జాతీయ యోగా దినో త్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మీకు గుర్తుందా. ఇది 10 సంవ త్సరాల కిందట ప్రారంభమైంది. ఇప్పుడు 10 సంవత్సరాలలో ఈ ధోరణి ప్రతి సంవత్సరం మరింత గొప్పగా మారుతోంది. ఎక్కువ మంది ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగాను అవలంబిస్తున్నారని ఇది సూచిస్తుంది. ఈసారి యోగా దినోత్సవ ఆకర్షణీయమైన చిత్రాలను మనం చాలా చూశాం. విశాఖపట్న సముద్ర తీరంలో మూడు లక్షల మంది కలిసి యోగా చేశారు. మరో అద్భుతమైన దృశ్యం కూడా విశాఖపట్నం నుండే వచ్చింది. రెండు వేలకు పైగా గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు 108 సూర్య నమస్కారాలు చేసిన దృశ్యమది. ఊహించుకోండి. ఎంత క్రమశిక్షణ, ఎంత అంకితభావం ఉండి ఉంటుందో. మన నావికాదళ నౌకల్లో క రీడా గొప్ప యోగా ప్రదర్శన కనిపించింది. సాహసం, సాధన కలిసి సాగాయి. గుజరాత్ ప్రజలు కూడా కొత్త చరిత్రను సృష్టించారు. వద్దే నగర్ లో 2121 మంది కలిసి భుజంగాసనం వేసి కొత్త రికార్డు సృష్టించారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ మొదలైన ప్రపంచంలోని ప్రతి పెద్ద నగరం నుండి యోగా చిత్రాలు వచ్చాయి. ప్రతి చిత్రంలో ఒక విషయం ప్రత్యేకంగా ఉంది. శాంతి, స్థిరత్వం, సమతుల్యత ఆ చిత్రాల్లో అంతర్భాగంగా ఉన్నాయి. ఈసారి థీమ్ కూడా చాలా ప్రత్యేకమైంది. యోగా ఫర్ వన్ ఎర్త్. వన్ హెల్త్.. అంటే ఒక భూమి ఒక ఆరోగ్యం అని ప్రధాని మోదీ అన్నారు. ఇది కేవలం నినాదం కాదు. ఇది వసుధైవ కుటుంబం అని తెలిపారు.



## జే 10సీ ఫైటర్ జెట్‌లు కొనే యోచనలో ఇరాన్

**టెహ్రాన్, బీజింగ్, జూన్ 29:** ఇజ్రాయెల్‌తో 12 రోజుల యుద్ధం తర్వాత ఇరాన్ తన రక్షణరంగంపై దృష్టి సారించింది. డ్రోన్లు, క్షిపణుల పరంగా శక్తిమంతంగానే ఉన్నా అత్యాధునిక ఫైటర్ జెట్ విమానాలు లేకపోవడంపై ఫోకస్ చేసింది. 1979 సమయంలో అమెరికా నుంచే కొనుగోలు చేసిన ఎఫ్-14 మాత్రమే ఇరాన్ వద్ద ఉండటంతో ఇటీవల ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో గట్టిగా ప్రతిఘటించలేకపోయింది. అందుకే చైనాకు చెందిన వంద జే-10సీ ఫైటర్ జెట్ విమానాలను కొనుగోలు చేయాలని యోచిస్తోంది. చైనాలో ఈ నెల 26న జరిగిన షాంగై సహకార సంస్థ సమావేశం సందర్భంగా జే-10సీ ఫైటర్ జెట్ విమానాల కొనుగోలుపై చర్చలు జరిగినట్లు సమాచారం. ఒక్కో విమానం ఖరీదు 40 మిలియన్ డాలర్లు.

## త్రిభాషా విధానంపై మహా సర్కారు వెనుకడుగు

**ముంబై, జూన్ 29:** మరాఠా, ఇంగ్లీష్ మాధ్యమ ప్రాథమిక పాఠశాలల్లో 'డీఫాల్ట్'గా హిందీ భాష నేర్చుకోవాలన్న నిర్ణయంపై నిరసన వెల్లువెత్తడంతో మహారాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చింది. ఈ విషయమై సవరిస్తూ గత ఏప్రిల్‌లో జారీ చేసిన త్రిభాషా విధానాన్ని ఉపసంహరిస్తున్నట్లు ఆదివారం తెలిపింది. తాజాగా విధాన రూపకల్పనకు డాక్టర్ నరేంద్ర జాదవ్ సారథ్యంలో కమిటీని ఏర్పాటు చేయాలని సీఎంఫడణవీస్ అధ్యక్షతన జరిగిన మహారాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఈ కమిటీ అన్ని వర్గాల వారితో సంప్రదిస్తుందని పేర్కొన్న ఫడణవీస్.. తమకు 'మరాఠీ' ముఖ్యమని తెలిపారు.

## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.

### జాగ్రత్త: కేంద్రం హెచ్చరిక



**న్యూఢిల్లీ**: అమాయకులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు రచిస్తున్నారు. తాజాగా దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు పేర్కొంటూ వాట్సప్‌లో వారు మెసేజ్‌లు పంపడంపై కేంద్రం అప్రమత్తమైంది. ప్రభుత్వం ఎలాంటి ఉచిత ల్యాప్‌టాప్‌లూ ఇవ్వడంలేదని స్పష్టం చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

**'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త: కేంద్రం హెచ్చరిక**

"కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లను అందించడం ద్వారా విద్యలో డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తోంది. అందువల్ల మీరు కేంద్ర ప్రభుత్వ ఉచిత ల్యాప్‌టాప్ పథకం కింద ఉచిత ల్యాప్‌టాప్ పొందాలనుకుంటే.. అధికారిక సైట్‌ను సందర్శించి మీ అర్హతను చెక్ చేసుకోచ్చు" అని పేర్కొంటూ సైబర్ కేటుగాళ్లు పంపిన మెసేజ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం కోరింది. ఈ సందేశం నకిలీది, పూర్తిగా మోసపూరితమైనదని ప్రకటించింది. ఇలాంటి అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయొద్దని కోరింది. ఎప్పుడైనా అధికారిక వర్గాల ద్వారా సమాచారాన్ని వెరిఫై చేసుకోవాలని కేంద్రం సూచించింది.

## బెజోస్ పెళ్లి సందడి



వెనిస్, జూన్ 29: అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, జర్నలిస్టు లారెన్ సాంచెజ్ వివాహం వెనిస్ గ్రాండ్ కెనాల్‌లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వివాహ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రముఖులు హాజరయ్యారు. సాధారణంగా పెళ్లి అనగానే సంగీత్, మెహందీ గుర్తొస్తాయి. కానీ బెజోస్, సాంచెజ్ కాస్త డిఫరెంట్‌గా ఫోమ్ పార్టీతో తమ పెళ్లి వేడుకలను మొదలుపెట్టారు. నురుగులో మునిగి తేలుతూ పార్టీ చేసుకుంటున్న బెజోస్, సాంచెజ్ ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ వివాహం కోసం బెజోస్ దాదాపు రూ.470 కోట్లు ఖర్చు పెట్టినట్లు సమాచారం. యూరప్‌లో ఇంత భారీ మొత్తంలో ఖర్చు పెట్టిన వివాహం ఇదే అని తెలుస్తోంది.

## మేఘాలయ మర్డర్ కేసులో మరో ట్విస్ట్



మేఘాలయ హనీమూన్ మర్డర్ కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజా రఘువంశీ హత్య కేసులో అతని భార్య, కేసులో ప్రధాన నిందితురాలు అయిన సోనమ్ బ్యాగ్‌ను తగలబెట్టి, ఆధారాలను నాశనం చేశారంటూ నమోదైన కేసుకు సంబంధించి షిల్లాంగ్ పోలీసులు మరో కీలక ఆధారాల్ని సేకరించారు. ఈ కేసులో సోనమ్ స్నేహితుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన షిలోమ్ జేమ్స్ మరో ముద్దాయిగా ఉన్న సంగతి తెలిసిందే. రాజా రఘువంశీని హత్య చేసిన తర్వాత సోమన్‌కు సంబంధించిన సాక్ష్యాల తాలూకు ఆనవాళ్లను నాశనం చేయడంలో షిలోమ్ జేమ్స్.. సోనమ్‌కు సహకరించాడన్న సంగతి పోలీసులు ఇప్పటికే కనుగొన్నారు.

అయితే, దీనిపై మరింత లోతుగా కూపీలాగుతున్న షిల్లాంగ్ పోలీసులు షిలోమ్ జేమ్స్‌ను వెంటబెట్టుకుని మధ్యప్రదేశ్‌లోని రత్లాం అనే ప్రాంతానికి చేరుకున్నారు. స్థానిక మంగళ్ మూర్తి కాలనీలోని సదరు ఇంటిపై షిల్లాంగ్ పోలీసులు, జేమ్స్‌ను వెంటబెట్టుకుని దాడి చేశారు. ఆ ఇంటి నుంచి రాజా రఘువంశీని హత్య చేసిన తర్వాత సోనమ్ బ్యాగ్‌లో ఉంచిన నగలు, డబ్బు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇంటిని కేసులో మరో నిందితుడైన విశాల్ చౌహాన్‌కు జేమ్స్ అద్దెకు ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఈ కేసులో ఎవరి పాత్ర ఏంటన్నది త్వరలోనే పోలీసులకు పూర్తి క్లారిటీ రాబోతోంది. నిందితులు జేమ్స్, తోమర్, అహిర్వార్ ప్రస్తుతం మేఘాలయ పోలీసుల ట్రాన్సిట్ కస్టడీలో ఉన్నారు. ఇలా ఉండగా, రాజా హత్య కేసుకు సంబంధించి షిలోమ్ జేమ్స్ ప్రమేయం మీద ఇప్పటికే పోలీసులు కొన్ని ఆధారాల్ని సేకరించారు. జేమ్స్ ఇచ్చిన సమాచారం ప్రకారం.. పలాసియా ఏరియాలోని మురుగుకాలువ నుంచి ఒక ప్లాస్టిక్ బ్యాగ్‌ను పోలీసులు గతంలోనే వెలికితీసి స్వాధీనం చేసుకున్నారు. జేమ్స్‌ను వెంటబెట్టుకుని వెళ్లి డ్రైన్‌లో గాలించగా ప్లాస్టిక్ బ్యాగ్ బయటపడింది. ఇందులో నాటు తుపాకీ ఉన్నట్టు సమాచారం. ఇక ఈ హత్యకు సంబంధించిన పూర్వాపరాల్లోకి వెళితే.. రాజా రఘువంశీ, సోనమ్ వివాహం గత మే 11న జరిగింది. హనీమూన్ కోసం మే 23న ఇద్దరూ కలిసి మేఘాలయ వచ్చారు. జూన్ 2న ఈస్ట్ ఖాసి హిల్స్ జిల్లా సోహ్రా ప్రాంతంలోని ఒక లోతైన గుంటలో రాజా రఘువంశీ మృతదేహాన్ని కనుగొన్నారు. అనంతరం హత్య కేసులో ప్రమేయం ఉన్న సోనమ్, ఆమె బాయ్‌ఫ్రెండ్ కుష్వాహాతో పాటు హత్యోదతంలో పాల్గొన్న సహ నిందితులు విశాల్ చౌహాన్, ఆకాష్ రాజ్‌పుత్, ఆనంద్ కుర్మిలను పోలీసులు అరెస్టు చేశారు. వీరు ప్రస్తుతం మేఘాలయలో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

## కాలేజీకి వెళ్లకుండా ఉంటే అలా జరిగేది కాదు..

### ఎమ్మెల్యే వ్యాఖ్యలపై షోకాజ్

**కోల్‌కతా:** దక్షిణ కోల్‌కతాలోని లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక హత్యాచార ఘటన సంచలనం సృష్టించిన క్రమంలో టీఎంసీ నేతల వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్నాయి. తాజాగా ఆ పార్టీ సీనియర్ నేత, కమర్‌హాటీ ఎమ్మెల్యే మదన్ మిత్రా వివాదాస్పద వ్యాఖ్యలతో చిక్కుల్లో పడ్డారు. దీనిపై ఆయనకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీచేసింది. మదన్ మిత్రా వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు గురికావడంతో టీఎంసీ దీనిపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించింది. వ్యక్తిగత హోదాలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారని, ఆయన వ్యాఖ్యలు పార్టీ అభిప్రాయం కాదని వివరణ ఇచ్చింది. మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది.

**ఎమ్మెల్యే ఏమన్నారంటే.**

లా కాలేజీ విద్యార్థినిపై హత్యాచార ఘటనను ఎమ్మెల్యే శనివారంనాడు ప్రస్తావిస్తూ, కాలేజీ మూసివేసినప్పుడు అమ్మాయిలు అక్కడకు వెళ్లడం మంచిది కాదనే సందేశం ఇందులో ఉందని, ఆ అమ్మాయి (బాధిత విద్యార్థిని) అక్కడికి వెళ్లకపోయి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేదికాదని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై పలువురు తీవ్ర విమర్శలు చేశాయి. ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఇతరుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని, బాధితురాలిని తప్పుపడుతున్నట్టు వ్యాఖ్యలు చేయడం సరికాదని విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై ఎమ్మెల్యే మిత్రాకు టీఎంసీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రత బక్షి ఆదివారంనాడు షోకాజ్ నోటీసు జారీ చేశారు. మిత్రా ఏమాత్రం సున్నితత్వంలేని అనవసర వ్యాఖ్యలు చేశారని, పార్టీ ప్రతిష్టను దెబ్బతినేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆ నోటీసులో పేర్కొన్నారు. మహిళలపై నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ టీఎంసీ సహించదని, ఇందుకు భిన్నంగా ఎమ్మెల్యే వ్యాఖ్యలున్నాయని తప్పుపట్టారు. మూడు రోజుల్లోగా తన వ్యాఖ్యలపై సంజాయిషీ ఇవ్వాలని సుబ్రత బక్షి ఆ నోటీసులో మిత్రాను కోరారు.

## మరో మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం కాబోతున్నారా?

**బెంగళూరు:** కర్ణాటక రాజకీయాల్లో నాయకత్వ మార్పు చర్చలు మళ్లీ వేడి పుట్టిస్తున్నాయి. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ త్వరలోనే సీఎం పదవిని స్వీకరిస్తారన్న ప్రచారం కొంతకాలంగా కొనసాగుతుండగా, తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఎ. ఇక్బాల్ హుస్సేన్ వ్యాఖ్యలతో ఆ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది.

ఇక్బాల్ హుస్సేన్ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, మరో రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడానికి శివకుమార్ చేసిన కృషి అందరికీ తెలిసిన విషయమేనని, పార్టీ అధిష్ఠానం కూడా శివకుమార్ గురించి చర్చిస్తోందని చెప్పారు.

ఇదిలా ఉండగా, ఇటీవల మంత్రి కె.ఎన్. రాజన్న కూడా సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక పరిణామాలు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, త్వరలోనే సీఎం మార్పు తథ్యమని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జోరందుకుంది.

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ విషయంపై స్పందిస్తూ, నాయకత్వ మార్పు నిర్ణయం అధిష్ఠానం పరిధిలో ఉందని, దీని గురించి బహిరంగంగా వ్యాఖ్యానించలేనని ఇప్పటికే స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సీఎం పదవి విషయంలో తీవ్రంగా చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. సిద్ధరామయ్య, శివకుమార్ రెండున్నరేళ్ల పాటు పదవిని పంచుకునేందుకు అంగీకరించినట్టు అప్పట్లో వార్తలు వినిపించాయి. శివకుమార్ కూడా పదేపదే సీఎం కావాలనే తపనను వ్యక్తం చేస్తూ, లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఎక్కువ సీట్లు గెలిస్తే తనకు బలం వస్తుందన్న మాటలు చెప్పారు. తాజా పరిణామాల నేపథ్యంలో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అవుతారా లేదా అనే అంశంపై కర్ణాటక కాంగ్రెస్‌లో అంతర్గత చర్చలు మళ్లీ ఊపందుకున్నాయి.

# గుండె బలహీనంగా ఉంటే ముఖంలో ఈ 4 సంకేతాలు..!



గుండె ఎందుకు బలహీనపడటానికి అనేక రకాల కారణాలు ఉండవచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు. హఠాత్తుగా పెరిగే రక్తపోటు గుండె కండరాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. దీని కారణంగా గుండె పనితీరు క్రమంగా బలహీనపడుతుంది. అలాగే డయాబెటిస్ కూడా గుండె ఆరోగ్యాన్ని బలహీనపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రించుకోవడంలో విఫలమైతే గుండె రక్త నాళాలను దెబ్బతీస్తుంది. ఇంకా క్రమరహిత జీవనశైలి, ధూమపానం, అధిక మద్యం, ఫాస్ట్ ఫుడ్, ఒత్తిడి, నిద్ర లేకపోవడం కూడా గుండెను బలహీనపరుస్తాయి.

గుండె మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం. ఇది మొత్తం శరీరానికి రక్తం, ఆక్సిజన్‌ను సరఫరా చేసేందుకు మన జీవితాంతం విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. కానీ గుండె బలహీనపడటం ప్రారంభించినప్పుడు లేదా సామర్థ్యం తగ్గడం మొదలైతే.. దాని ప్రభావం అంతర్గత అవయవాలపై మాత్రమే కాకుండా ముఖంపై కూడా కనిపిస్తుంది. వైద్యులు, కార్డియాలజిస్టుల ప్రకారం ముఖంపై ఈ కింది లక్షణాలు కనిపిస్తాయి. వీటిని సకాలంలో గుర్తిస్తే గుండె జబ్బులు తీవ్రంగా మారకుండా నిరోధించవచ్చు.

**గుండె బలహీనంగా ఉంటే ముఖంలో ఈ 4 సంకేతాలు..**

**పాలిపోయిన ముఖం..**

గుండె పనితీరు సరిగాలేకపోతే ముఖం పాలిపోవడమనే లక్షణం అత్యంత సాధారణంగా కనిపిస్తుంది. గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేనప్పుడు శరీర భాగాలకు తగినంత ఆక్సిజన్ అందదు. ఇది ముఖ చర్మాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీని వలన ముఖం నిస్తేజంగా లేదా అనారోగ్యంగా కనిపిస్తుంది. కొన్నిసార్లు కళ్ళ కింద నల్లటి వలయాలు ఏర్పడి ముదురు రంగులోకి మారుతాయి.

**సైనోసిస్ (ముఖం లేదా పెదవులు నీలి రంగులోకి మారడం)**

మరో ముఖ్యమైన సంకేతం ముఖం లేదా పెదవులు నీలిరంగులోకి మారడం (సైనోసిస్). శరీరానికి తగినంత ఆక్సిజన్ అందనప్పుడు పెదవులు, గోళ్లు, ముఖం నీలం లేదా బూడిద రంగులోకి మారడం ప్రారంభిస్తాయి. ఈ పరిస్థితి ముఖ్యంగా గుండె వైఫల్యం లేదా తీవ్రమైన గుండె సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులలో కనిపిస్తుంది.

**ముఖం మీద నిరంతర వాపు..**

మూడవ లక్షణం ముఖం మీద నిరంతరం వాపు. గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేనప్పుడు శరీరంలో ద్రవాలు పేరుకుపోవడం మొదలవుతుంది. దీని ప్రభావం ముఖ చర్మంపై వాపు రూపంలో కనిపిస్తుంది, ముఖ్యంగా ఉదయం నిద్ర మేల్కొన్నప్పుడు.

**అధిక చెమట..**

నాల్గవ లక్షణం అధిక చెమట లేదా ముఖం తరచుగా తడిగా ఉండటం. బలహీనమైన గుండె సాధారణ విధులను నిర్వహించడానికి మరింత కష్టపడాల్సి ఉంటుంది. దీని వలన శరీరం అధిక చెమట ఉత్పత్తి చేస్తుంది. భారీగా కష్టపడకున్నా ముఖం పదే పదే చెమటతో తడిసిపోతే ఇది గుండె సమస్యకు సంబంధించిన సంకేతం కావచ్చు.

పై లక్షణాలను ఎప్పుడూ విస్మరించకూడదు. ముఖ్యంగా అలసట, ఊపిరి ఆడకపోవడం లేదా ఛాతీ నొప్పితో ఉంటే వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించి ECG, ఎకో, రక్త పరీక్షలు వంటి అవసరమైన పరీక్షలు చేయించుకోండి. గుర్తుంచుకోండి. గుండె జబ్బులు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కానీ ముఖంపై కనిపించే సంకేతాలు గుర్తించారంటే సకాలంలో చికిత్స తీసుకోవడం సాధ్యమవుతుంది. అయితే ప్రతి రోగిలో ఇవి కనిపించాల్సిన అవసరం లేదు. కానీ, మీకు పై లక్షణాల్లో ఏది కనిపించినా వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.



# తరచుగా ఆవలిస్తుంటే జాగ్రత్త..

## మీ శరీరం చెప్పే ఆరోగ్య సంకేతాలు ఇవే!

ఆవలింతలు అంటే నిద్ర వచ్చే ముందు లేదా అలసటగా ఉన్నప్పుడు వచ్చే సహజమైన చర్య. ఇది సాధారణంగా గాలిని లోపలికి పీల్చి, ఆపై వదిలివేయడం ద్వారా జరుగుతుంది. అయితే, మీరు పదే పదే ఆవలిస్తూ ఉంటే జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, కొన్నిసార్లు ఆవలింతలు ఇతర ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. కొంతమంది తరచుగా ఆవలిస్తూ ఉంటారు. అయితే, ఇలా ఆవలింతలు రావడానికి ప్రధానంగా కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**మెదడుకు ఆక్సిజన్ లేకపోవడం**

ఆవలింతకు ప్రధాన కారణం మెదడుకు తగినంత ఆక్సిజన్ చేరకపోవడం. శరీరంలో ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉన్నప్పుడు లేదా కార్బన్ డయాక్సైడ్ స్థాయి పెరిగినప్పుడు మెదడు ఆవలింత ద్వారా ఉష్ణోగ్రత, ఆక్సిజన్ మొత్తాన్ని నియంత్రిస్తుంది. వేడి, తేమతో కూడిన వాతావరణంలో లేదా ఎక్కువసేపు ఒకే చోట కూర్చోవడం ద్వారా ఇలా జరుగుతుంది. కాబట్టి, లోతైన శ్వాస తీసుకోవడం, స్వచ్ఛమైన గాలిలో నడవడం, వెంటిలేషన్ ఉన్న ప్రదేశంలో ఉండటం వల్ల ఈ సమస్య తగ్గుతుంది.

**శారీరక, మానసిక ఒత్తిడి**

ఒత్తిడి, ఆందోళన కూడా తరచుగా ఆవలించడానికి కారణమవుతాయి. మనం ఒత్తిడికి గురైనప్పుడు మన శ్వాస ప్రక్రియ సక్రమంగా ఉండదు. ఇది మెదడుకు ఆక్సిజన్ సరఫరాను ప్రభావితం చేస్తుంది. దీనితో పాటు ఒత్తిడి కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాబట్టి, ఒత్తిడిని తగ్గించడానికి మీరు యోగా, ధ్యానం, లోతైన శ్వాస తీసుకోవడం వంటి పనులు చేయడం మంచిది.

**మందుల దుష్ప్రభావాలు**

యాంటీ-డిప్రెసెంట్స్, యాంటిహిస్టామైన్లు లేదా నొప్పి నివారణ మందులు వంటి కొన్ని మందులు తరచుగా ఆవలింతకు కారణమవుతాయి. ఈ మందులు మెదడు రసాయనాలను ప్రభావితం చేస్తాయి. ఇవి నిద్రకు దారితీస్తాయి. మందులు ఆవలింతను పెంచుతున్నాయని మీకు అనిపిస్తే మీ వైద్యుడిని సంప్రదించండి. వారు ప్రత్యామ్నాయ చికిత్సలను సూచిస్తారు.

**ఆరోగ్య సమస్యలు**

తరచుగా ఆవలింతలు రావడం వల్ల స్లీప్ అప్నియా, నార్కోలెప్సీ లేదా థైరాయిడ్ సమస్యలు వంటి కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా సంభవిస్తాయి. స్లీప్ అప్నియా అధిక నిద్రకు కారణమవుతుంది. రాత్రి నిద్రపోతున్నప్పుడు అనేక సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. దీని కారణంగా సరిగ్గా నిద్రపోలేరు. మరుసటి రోజు చాలా అలసిపోయినట్లు అనిపించవచ్చు. నార్కోలెప్సీ కూడా నిద్రకు సంబంధించిన సమస్య. ఈ సమస్య ఉన్నవారు ఎప్పుడైనా, ఎక్కడైనా అకస్మాత్తుగా నిద్రపోవచ్చు. ఈ వ్యాధి ఉన్నావారు పగటిపూట కూడా ఎక్కువగా నిద్రపోతారు. దీని కారణంగా ఎక్కువగా ఆవలిస్తూ ఉంటారు. అలసట, తలనొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఆవలింతతో పాటు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# మైగ్రేన్‌తో బాధపడుతున్నారా?


నేడు ప్రపంచ జనాభాలో 14 నుంచి 15 శాతం మంది మైగ్రేన్ సమస్యతో బాధపడుతున్నారు. మైగ్రేన్ కారణంగా రోజు వారి పనులు సరిగా చేసుకోలేక.. ఉద్యోగాలకు వెళ్లలేక అల్లాడిపోతున్న వారు చాలా మందే ఉన్నారు. తరచుగా డాక్టర్ల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు. డాక్టర్ల చుట్టూ తిరిగినా మైగ్రేన్ నుంచి పూర్తిగా బయటపడేవాళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ఇలాంటి సమయంలో డాక్టర్లు కూడా చేయలేని పని కోకాకోలా కూల్ డ్రింక్ చేస్తోంది.

మైగ్రేన్ సమస్యతో బాధపడేవాళ్లు చాలా మంది కోకాకోలా కూల్ డ్రింక్ తాగి ఉపసమనం పొందుతున్నారు. కోకాకోలా మైగ్రేన్ నుంచి తక్షణ ఉపసమనాన్ని ఇస్తోంది. దీన్ని డాక్టర్లు సైతం ధ్రువీకరిస్తున్నారు. డాక్టర్ కే కెన్నిస్ దీనిపై మాట్లాడుతూ.. 'కోక్ లోని కెఫైన్ నరాల పనితీరుకు అంతరాయం కలిగిస్తుంది. కొన్ని సార్లు ఆ అంతరాయం పాజిటివ్‌గా పని చేస్తుంది' అని అన్నారు. అయితే, కోక్ థెరపీ అందరికీ వర్కవుట్ అవ్వదట. కొంతమంది మైగ్రేన్ బాధితులు మాత్రమే కోక్ తాగి రిలీఫ్ పొందుతున్నారు.

**మైగ్రేన్ అంటే ఏమిటి? ఎందుకు వస్తుంది?**

మైగ్రేన్ అనేది ఓ న్యూరలాజికల్ సమస్య. ఈ సమస్య కారణంగా తరచుగా తలనొప్పి వస్తూ ఉంటుంది. ఆ తలనొప్పి కారణంగా వికారం, వాంతులు అయ్యే అవకాశం ఉంటుంది. కొంతమంది మైగ్రేన్ బాధితులు వెలుతురు, శబ్ధాల కారణంగా ఇబ్బంది పడుతూ ఉంటారు. మైగ్రేన్ ఎంతలా వేధిస్తుందంటే.. ఆ బాధ భరించలేక ప్రాణాలు తీసుకున్న వారు కూడా ఉన్నారు. మైగ్రేన్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. జెనెటిక్స్, హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి వంటివి ప్రధాన కారకాలుగా ఉన్నాయి.





# ఈ 5 అలవాట్లు పాటిస్తే.. వయస్సు పెరిగినా అందం తగ్గదు..

నేటి బిజీ జీవితంలో చాలా మంది తమ కోసం సమయం కేటాయించలేకపోతున్నారు. దీని వల్ల ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, చర్మ సమస్యలు వంటివి ఎన్నో ఎదురవుతున్నాయి. అయితే, మీరు 60 ఏళ్ల వయసులో కూడా యవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించాలనుకుంటే మీ జీవనశైలిలో ఈ 5 అలవాట్లను చేర్చుకోవడం ముఖ్యం.

**ప్రతిరోజూ వ్యాయామం**

శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలి. రోజూ కనీసం 30 నిమిషాలు నడక, యోగా, స్ట్రెచింగ్ లేదా తేలికపాటి వ్యాయామాలు చేయడం వల్ల శరీరం యాక్టివ్‌గా ఉంటుంది. కండరాలు బలంగా ఉండి, చర్మం ముడతలు లేకుండా మెరిసిపోతుంది.

**పోషకాహారం**

ఆహారం మన ఆరోగ్యంలో కీలకపాత్ర పోషిస్తుంది. కూరగాయలు, తాజా పండ్లు, గింజలు, ఒమేగా-3 కొవ్వులు ఉండే ఆహారం తీసుకుంటే చర్మానికి పోషణ కలుగుతుంది. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల చర్మం హైడ్రేడెట్‌గా ఉంటుంది.

**తగినంత నిద్ర**

రోజుకు కనీసం 7-8 గంటలు నిద్ర అవసరం. గాఢ నిద్ర వల్ల శరీరం రిపేర్ అవుతుంది. చర్మానికి విశ్రాంతి లభిస్తుంది. మంచి నిద్ర వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు పోతాయి. అలాగే, ఆరోగ్యంగా కూడా ఉంటారు.

**ఒత్తిడిని తగ్గించుకోండి**

ఒత్తిడి నియంత్రించాలంటే ధ్యానం, ప్రాణాయామం వంటివి ప్రయత్నించండి. మీకు ఇష్టమైన పనులకు కొంత సమయం కేటాయించండి. సానుకూల ఆలోచనలు మనసును ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి.

**చర్మ సంరక్షణ**

ఇంటి నుంచి బయటకు వెళ్తే తప్పనిసరిగా సన్‌స్క్రీన్ రాసుకోండి. వారానికి ఒక్కసారి ఫేస్ ప్యాక్, స్క్రబ్ వంటివి ఉపయోగించండి. ఇంట్లో తయారుచేసే చర్మ సంరక్షణ పద్ధతులు కూడా ఉపయోగించండి.



# వర్షాకాలంలో ఏ కూరగాయలు తినాలో తెలుసా..

వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ. ఎందుకంటే, వర్షాల కారణంగా వాతావరణంలో తేమ పెరిగి, సూక్ష్మక్రిములు, దోమలు వృద్ధి చెంది వివిధ రకాల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆహారం, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఈ సీజన్‌లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల ఆరోగ్యాన్ని కాపాడే కూరగాయలు తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కాకరకాయ**

వర్షాకాలంలో కాకరకాయ తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. అలాగే, వర్షాకాలంలో వచ్చే అనేక ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**దొండకాయ**

వర్షాకాలంలో దొండకాయ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. దొండకాయలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుండి కూడా ఇవి రక్షణ కల్పిస్తాయి.

**బీరకాయ**

వర్షాకాలంలో బీరకాయ కూర తినడానికి చాలా బాగుంటుంది. ఇది తేలికగా జీర్ణమయ్యే కూరగాయ. వర్షాకాలంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు ఇది ఒక మంచి పరిష్కారం. బీరకాయలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి.

**పొట్లకాయ**

వర్షాకాలంలో పొట్లకాయ తినడం మంచిదే. పొట్లకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వర్షాకాలంలో, ఆహారం శుభ్రంగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే తేమ పెరగడం వల్ల బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులు వేగంగా పెరుగుతాయి. దీని వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి.

# వింబుల్డన్ నేటి నుంచి

## హ్యాట్రిక్‌పై అల్కారజ్ గురి

## టాప్ సీడ్‌గా సినర్

## 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో జొకోవిచ్

## మహిళల ఫేవరెట్లు గాఫ్, సబలెంక



లండన్: డబుల్ డిఫెండింగ్ చాంప్ కార్లోస్ అల్కారజ్ మరోసారి వింబుల్డన్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నాడు. సోమవారం నుంచి జరిగే గ్రాస్‌కోర్ట్ గ్రాండ్‌స్లామ్‌లో రెండో సీడ్ అల్కారజ్ విజేతగా నిలిస్తే.. దిగ్గజం రోజర్ ఫెడరర్ తర్వాత హ్యాట్రిక్ సాధించిన ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తాడు. గతేడాది అల్కారజ్ చేతిలో ఓడి రన్నర్‌పగా నిలిచిన సెర్బియా యోధుడు నొవాక్ జొకోవిచ్ తన 25వ టైటిల్ కలను నెరవేర్చుకోవాలన్న పట్టుదలతో ఉన్నాడు. కానీ, ఇటీవలి ఫామ్‌తోపాటు జొకో ఫిట్‌నెస్ చూస్తుంటే కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆరో సీడ్‌గా బరిలోకి దిగుతున్న జొకో తొలి రౌండ్‌లో అలెగ్జాండర్ ముల్లర్‌తో తలపడనున్నాడు. అయితే, క్వార్టర్స్‌లో నాలుగో సీడ్ జాక్ డ్రేపర్ రూపంలో నొవాక్‌కు అసలుసిసలు సవాల్ ఎదురయ్యే అవకాశం ఉంది. ఇది గట్టెక్కితే సెమీసలో టాప్ సీడ్ జానిక్ సినర్‌తో ఆడాల్సి రావచ్చు. తొలి రౌండ్‌లో లూకా నర్డీ (ఇటలీ)తో సినర్, ఫాబియో ఫాగ్ని (ఇటలీ)తో అల్కారజ్ ఆడనున్నారు. మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్, మెద్వెదెవ్, ఆండీ రుబ్లేవ్, హెూల్గర్ రూన్ కూడా సత్తా చాటాలనుకొంటున్నారు.



**మహిళల పోటీ రసవత్తరం**

మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ అరియానా సబలెంక, ఫ్రెంచ్ ఓపెన్ విజేత కొకొ గాఫ్, 8వ సీడ్ ఇగా స్వియటెక్ మధ్య పోటీ తీవ్రంగా ఉంది. 2016లో సెరెనా విలియమ్స్ ఏడో టైటిల్ సాధించిన తర్వాత.. వరుసగా కొత్త చాంపియన్లే వస్తున్నారు. కాగా, డిఫెండింగ్ చాంప్ బార్బరా క్రెజికోవా పేలవ ఫామ్ కొనసాగుతుండడంతో ఆమెపై పెద్దగా అంచనాలు లేవు. సబలెంక ముందుకు సాగితే.. క్వార్టర్స్‌లో మాడిసన్ కీస్‌ను ఎదుర్కోవాల్సి రావచ్చు. గతేడాది రన్నరప్, నాలుగో సీడ్ జాస్మిన్ పౌలినీకి క్వార్టర్స్‌లో క్విన్‌వెన్ జాంగ్ రూపంలో గట్టిసవాల్ ఎదురుకావచ్చు. రెండో సీడ్ కొకొ గాఫ్.. తొలి రౌండ్‌లో డయానా ఎస్ట్రీమ్‌స్కాతో, కుదర్మెటోవాతో స్వియటెక్ తలపడనున్నారు. రిబకినా, మిర్రా ఆంద్రీ కూడా అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకొంటున్నారు.

**లైన్ జడ్జిలు లేకుండా..**

147 ఏళ్ల వింబుల్డన్ చరిత్రలో తొలిసారి లైన్ జడ్జిలు లేకుండా టోర్నీ జరగనుంది. టెక్నాలజీకి పెద్ద పీట వేసిన నిర్వాహకులు ఎలక్ట్రానిక్ లైన్ కాలింగ్ సిస్టమ్‌ను తొలిసారి ఉపయోగించనున్నారు. ఇందుకోసం 450 ట్రాకింగ్ కెమెరాలను కూడా ఉపయోగించనున్నారు. అంతేకాకుండా సింగిల్స్ ఫైనల్ మ్యాచ్‌లను రెండు గంటలు ఆలస్యంగా అంటే.. సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. ప్రైజ్‌మనీని కూడా గతేడాదితో పోల్చితే 11 శాతం పెంచారు.

# సెమీస్‌లో నిఖత్

## తెలంగాణ నుంచి మరో ఇద్దరు..

మహిళల ఎలైట్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో తెలంగాణ బాక్సర్లు సత్తాచాటారు. భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్), తెలంగాణ బాక్సింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ పోటీలలో భాగంగా ఆదివారం జరిగిన క్వార్టర్స్ పోరులో 48-51 కిలోల విభాగంలో బరిలోకి దిగిన ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్..

5-0తో కల్పన (సాయ్ నార్త్)పై అలవోక విజయం సాధించింది. 57-60 కిలోల విభాగంలో నిహారిక.. 5-0తో ప్రియాంక (చండీగఢ్)ను మట్టికరిపించింది. 60-65 కిలోల కేటగిరీలో యశి శర్మ.. 3-2తో సరితా భాయ్ (ఉత్తరప్రదేశ్)పై గెలిచి సెమీస్‌కు అర్హత సాధించింది. ఒలింపియన్ లవ్లీనా బోర్గొహెయిన్.. 70-75 కిలోల విభాగంలో పంజాబ్ బాక్సర్ క్రిష్ వర్మపై గెలిచి సెమీస్ చేరింది.






# సీఏసీ చైర్మన్‌గా ప్రజ్ఞాన్ ఓఝా : హెచ్‌సీఏ ఏజీఎం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) ఎలాంటి రసాభాస లేకుండా ప్రశాంతంగా జరిగింది. ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఏజీఎంలో హెచ్‌సీఏ క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) చైర్మన్‌గా మాజీ క్రికెటర్ ప్రజ్ఞాన్ ఓఝా పేరును మెజారిటీ సభ్యులు ప్రతిపాదించడంతో అతడి నియామకం లాంఛనం కానుంది. జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి కోసం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు అధ్యక్షతన డిస్ట్రిక్ క్రికెట్ డెవల్‌పమెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. హెచ్‌సీఏ లీగ్స్ నిర్వహణ కూడా అసోసియేషన్‌లోని లీగ్ కమిటీనే పర్యవేక్షించేలా త్వరలో చైర్మన్‌ను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ ఏడాది తెలంగాణ టీ20 ప్రీమియర్ లీగ్ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో గవర్నింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాలో స్టేడియం నిర్మించేందుకు జిల్లాకో 25 ఎకరాల భూమి హెచ్‌సీఏకు ప్రభుత్వం సబ్సిడీ ధరకు ఇచ్చేలా సంఘంలో సభ్యులుగా ఉన్న ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రఘురామ్ రెడ్డి కృషి చేయాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు చాముండేశ్వర్‌నాథ్ కోరారు. ఈ సమావేశంలో మాజీ క్రికెటర్లు అజరుద్దీన్, వెంకటపతి రాజు, హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అప్పుడు గుండె ఆగినంత పనైంది



న్యూఢిల్లీ: భారత జట్టు రెండో టీ20 ప్రపంచకప్‌ను సాధించి ఈనెల 29కి ఏడాది పూర్తయ్యింది. దక్షిణాఫ్రికాతో జరిగిన నాటి ఫైనల్లో భారత్ విశ్వకప్ గెల్చుకుంది. ఆ మ్యాచ్ చివరి ఓవర్‌లో సూర్యకుమార్ బౌండరీ లైన్ దగ్గర చక్కగా బ్యాలెన్స్ చేసుకుంటూ పట్టిన క్యాచ్ అత్యంత ముఖ్యమైంది. అయితే ఆ క్యాచ్ రివ్యూ సమయంలో తాము పడిన ఆందోళన అంతా ఇంతా కాదని అప్పటి కెప్టెన్ రోహిత్ తెలిపాడు. 'సూర్య క్యాచ్‌ను థర్డ్ అంపైర్ చెక్ చేస్తున్నప్పుడు మాకు గుండె ఆగినంత పనైంది. నిజానికి ఆ బంతి వెళ్లిన తీరుకు కచ్చితంగా బౌండరీ లైన్ దాటాల్సిందే. కానీ అప్పుడు వీచిన బలమైన గాలులకు బంతి కాస్త గ్రౌండ్‌లోకి వచ్చినట్టుంది. అలాగే థర్డ్ అంపైర్ నిర్ణయం చూసేందుకు కూడా నాకు ధైర్యం చాల్లేదు. అందుకే అవుటా? నాటౌటా? అనేది నువ్వే చూసి చెప్పు అని సూర్యతో అన్నా' అని రోహిత్ గుర్తుచేసుకున్నాడు. మరోవైపు సఫారీలకు 30 బంతుల్లో 30 రన్స్ కావాల్సిన వేళ పంత్ హఠాత్తుగా మోకాలి నొప్పంటూ సైగ చేయడంతో మ్యాచ్ కాసేపు ఆగింది. అయితే రోహిత్ మాత్రం పంత్‌ది నిజమైన నొప్పే అని భావించాడట. కానీ ప్రత్యర్థి లయను దెబ్బతీసేందుకు పంత్ పన్నిన వ్యూహమని తర్వాత తెలిసిందని రోహిత్ చెప్పాడు.

# డాక్టర్.. నేను మళ్లీ క్రికెట్ ఆడగలనా?

## హాస్పిటల్‌కు తీసుకొచ్చాక పంత్ అడిగిన తొలి ప్రశ్న ఇదే..

## ఆసక్తికర విషయాలు వెల్లడించిన దిన్షా పార్థివాలా

**లండన్ :** రెండున్నరేండ్ల క్రితం తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై మరణం అంచులవరకూ వెళ్లినా.. ప్రస్తుతం జట్టులో కీలకసభ్యుడిగా మారిన టీమ్‌ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ప్రమాదంపై అతడికి వైద్యం చేసిన ప్రముఖ సర్జన్ డాక్టర్ దిన్షా పార్థివాలా ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తనను ముంబైలోని దవాఖానాకు తీసుకొచ్చిన వెంటనే పంత్ డాక్టర్‌తో.. 'నేను మళ్లీ క్రికెట్ ఆడగలనా?' అని అడిగాడట! ఇదే విషయమై పార్థివాలా స్పందిస్తూ.. "పంత్ చాలా అదృష్టవంతుడు. మొదటిసారిగా అతడిని హాస్పిటల్‌కు తీసుకొచ్చినప్పుడు పంత్ కాలిలో కుడి మోకాలి లిగ్మెంట్ స్థానభ్రంశం చెందింది. అంతేగాక లోపల చిన్నచిన్న గాయాలు చాలా అయ్యాయి. సర్వసాధారణంగా ఇటువంటి రోడ్డు ప్రమాద ఘటనల్లో మరణించే ఆస్కారమే ఎక్కువ. అయితే అంత పెద్ద ప్రమాదం జరిగినా పంత్ కుడి కాలి రక్తనాళాలు దెబ్బతినకపోవడం అతడి అదృష్టం. ఒకవేళ అవి దెబ్బతింటే మాత్రం పంత్ కాలిని పూర్తిగా తొలగించాల్సి వచ్చేది.

హాస్పిటల్‌కు తీసుకురాగానే పంత్ నాతో.. 'నేను మళ్లీ క్రికెట్ ఆడగలనా డాక్టర్?' అని ప్రశ్నించాడు. అతడి తల్లి మాత్రం.. 'నా కొడుకు మళ్లీ నడవగలడా?' అని అడిగింది. సర్జరీ తర్వాత పంత్ మొదట్లో చేతులు కూడా కదపలేకపోయాడు. కానీ క్రమంగా అతడు తన పనులు తాను చేసుకోగలిగాడు. నాలుగైదు నెలల తర్వాత ఊతకర్రలు లేకుండా నడవగలిగాడు' అని తెలిపారు. 2022 డిసెంబర్ 30న ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్‌కు వెళ్తున్న పంత్.. రూర్కీ వద్ద ప్రమాదానికి గురైన విషయం విదితమే. సుమారు 18 నెలల విరామం తర్వాత అతడు పూర్తిగా కోలుకుని మళ్లీ ఆటలోకి అడుగుపెట్టాడు. కాగా కొద్దిరోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్‌తో పాటు ఇటీవలే ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో శతకాలు సాధించిన తర్వాత పంత్ చేసిన 'సోమర్‌సాల్ట్' విన్యాసం అతడికి అనవసరమని, అలాంటివి చేయకుండా ఉండటమే మంచిదని పార్థివాలా సూచించారు.





# యాదగిరిగుట్టలో భక్తుల సందడి

### ధర్మదర్శనానికి 2 గంటలు, స్పెషల్ దర్శనానికి అరగంట సమయం

### సండే టెంపుల్ కు రూ.51.93 లక్షల ఆదాయం

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. హైదరాబాద్ సహా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. రద్దీతో దర్శన, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణాలు కిటకిలాడాయి. స్వామివారి దర్శనానికి రెండు గంటలు, స్పెషల్ దర్శనానికి అరగంట సమయం పట్టింది. ఆలయంలో నిర్వహించిన నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హెూమంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవలో ముగిశాయి. భక్తులు జరిపించిన నిత్య పూజలు, నిత్య కైంకార్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ. 51,93,737 ఆదాయం వచ్చింది. ప్రసాద విక్రయం ద్వారా రూ. 20,66,440, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ. 5.39 లక్షలు, వీఐపీ దర్శనాల ద్వారా రూ. 11.10 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ. 4,80,300 ఇన్ కమ్ వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

**యాదగిరీశుడి సేవలో స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి యోగితా రాణా దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆమెకు ఆలయ ప్రధానార్చకులు నల్లంతిఘల్ లక్ష్మీనరసింహాచార్యులు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు.



# ఈటలలకు.. అధ్యక్ష పదవి దక్కేనా?

## రసవత్తరంగా బిజెపి రాష్ట్ర రాజకీయం

## ఈటల అభిమానుల్లో ఉత్కంఠ!



(కోరెం సుధాకర్ రెడ్డి జనతా న్యూస్ హుజురాబాద్)

బిజెపి నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కుతుందా లేదా అనే విషయమై.. అందరి దృష్టి నెలకొంది.

**ఈటల నేపథ్యం ఇది..**

హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఈటల రాజేందర్ పొలిటికల్ రంగం నుండి వచ్చారు. 2003లో రాజకీయ ఆరంగేట్రం చేశారు. విద్యార్థిగా నాడు పిడిఎస్యూ లో పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. 2004 నుండి 2023 వరకు పాత కమలాపూర్, హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2020లో బి ఆర్ ఎస్ కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. అనంతరం జరిగిన.. ఉప ఎన్నికలో విజయం సాధించారు. కానీ 2023 లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి బి ఆర్ ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందారు.

**అనుకూలతలు ప్రతికూలతలు ఏమిటి?**

ఈటెల బిసి వర్గం నేతగా ప్రాచుర్యం పొందారు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆయన ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. అందరికీ అనుకూలంగా ఉండే నేతగా, సౌమ్యుడిగా అందరినీ కలుపుకొని పోతారని ఈటలకు పేరు ఉంది. కానీ.. బిజెపిలో.. గ్రూపుల పోరు కూడా ఉంది. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కి, ఈటలకు పొసగడం లేదు. మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన తర్వాత ఈటెల హుజురాబాద్ ప్రాంతం వైపు రావడం లేదు. బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ కు కూడా రావడం తక్కువే. అలాగే ఎంపీలు ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు లతో కూడా అంతంత మాత్రమే సంబంధాలు ఉన్నట్టు తెలుస్తోంది. సీనియర్ నేత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాత్రం ఈటెల వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. ఈటెల బిజెపిలో చేరేందుకు నడు కిషన్ రెడ్డి కూడా ప్రోత్సహించినట్టు తెలుస్తోంది. సీనియర్ బిజెపి నేతలు ఈటెల కు అధ్యక్ష పదవి కట్టబెట్టే విషయంలో వ్యతిరేకించవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈటల లెఫ్ట్ ఐడియాలజీ కలిగి ఉన్నారని.. కేవలం తన ఆస్తులు కాపాడుకునేందుకు, రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు బిజెపిలో కొనసాగుతున్నారని వాదన కూడా కొందరు చేస్తున్నారు. కానీ వీటన్నింటినీ ఈటెల వర్గం కొట్టి పారేస్తోంది. ఆయన మనస్ఫూర్తిగా బిజెపికి పని చేస్తున్నారని, ఆయనకు అధ్యక్ష పదవికిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ఆయన హుజూరాబాద్ ను వదిలిపెట్టలేదని.. ఈటెల భవిష్యత్తులో.. హుజురాబాద్ కేంద్రంగానే పనిచేస్తారని.. ఆయన కాబోయే ముఖ్యమంత్రి అభ్యర్థి అని కూడా ఆయన అభిమానులు ప్రచారం చేస్తున్నారు.

ఏది ఏమైనా బిజెపి రాష్ట్ర సారథిని నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించడం.. ఈ పదవిని ఈటెల రాజేందర్ ఆశిస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. అందరి దృష్టి ఈ అంశంపైనే నెలకొంది. మరో రెండు రోజుల్లో అధ్యక్షుడు ఎవరు? ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఎవరికి ఉన్నాయి? అనే విషయం తేలనుంది.

## ఎంఐఎం పార్టీలో భారీగా చేరికలు



కోరుట్ల, జనతా న్యూస్: కోరుట్ల పట్టణంలోని పలు వార్డులకు చెందిన మైనారిటీ యువకులు ఎంఐఎం పార్టీకి ఆకర్షితులై ఆదివారం రోజున ఏర్పాటు చేసిన ఎంఐఎం పార్టీ చేరికల కార్యక్రమములో భారీగా యువకులు చేరారు కరీంనగర్ జిల్లాఎంఐఎం పార్టీ అధ్యక్షులు మరియు జిల్లా ఇంచార్జ్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, కోరుట్ల పట్టణ ఎంఐఎం అధ్యక్షులు ఎం డి రఫీ సమక్షంలోఎంఐఎం పార్టీలో పలు వార్డులకు చెందిన యువకులు 200 మందికి పైగా పార్టీలో చేరగా పార్టీలో చేరిన వారికి పట్టణ అధ్యక్షులు ఎం డి రఫీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ ప్రజా సంక్షేమమే తమ ఏకైక లక్ష్యంగా ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందని, ఎంఐఎం నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిస్వార్థ చేస్తున్నందున మైనారిటీ యువకులు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లుగా పేర్కొన్నారు రానున్న మున్సిపల్ వార్డు ఎన్నికల్లో ఎంఐఎం 10 నుంచి 15 సీట్లను సాధిస్తుందని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి కలీం,నాయకులు అబ్దుల్ వాజీద్,రహీం,సురేష్,హాఫీజ్ ఖురేషి,సల్మాన్,సమీర్ కర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నేతలు

హుజురాబాద్ జూన్ 29 జనతా న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బిజెపి నాయకులు వీక్షించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అహల్య నగర్ 23వ బూతులు బూత్ అధ్యక్షులు నాంపల్లి సుమన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో చాలామంది నిరుపేదలు ట్రకోమా అనేకంటి చూపు వ్యాధితో బాధపడ్డారని వారందరికీ దాని నుండి విముక్తి కలిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక చొరవ చూపిందన్నారు. దేశంలో 95 కోట్ల మంది వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తూర్పాటి రాజు, రావుల వేణు, అంకటి వాసు, గంట సంపత్, బురగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, కొడిమ్యాల పవన్, రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలకు అండగా ఉంటూ సేవ చేస్తా

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




తిమ్మాపూర్, జనతా న్యూస్ మాదిగలకు పని చేసే విషయంలో అందరికంటే ముందు ఉంటానని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

ఆదివారం అల్గునూరులోని ఓ కన్వెన్షన్ లో మాదిగ అఫీషియల్ కాంగ్రెస్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తాను సామాన్య వ్యక్తినని, కష్టం తెలిసిన వాడినని, అందుకే అందరి కొత్త సుఖాల్లో పాలుపంచుకుంటానని చెప్పారు. జెడ్పిటిసిగా పని చేసిన కాలంలో తాను పాలకుల నుంచి అనేక అవమానాలు ఎదుర్కొన్నానని, ఆ కసితోనే తాను జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే కాగలిగన్నారు. ఇప్పుడు మీ అందరి సహకారంతో మంత్రి అయ్యానని చెప్పారు. నాలుగు శాఖలకు సంబంధించి బడ్జెట్ కేటాయించే శాఖలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రిని చేశారన్నారు.

మరో ముఖ్య అతిథి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాదిగ అని చెప్పుకోలేని స్థితి నుంచి మాదిగ అని గర్వంగా చెప్పే స్థాయికి మాదిగ జాతి చేరుకోవడం శుభ పరిణామమని అన్నారు. వర్గీకరణతో మాదిగల బతుకులు మరింత బాగుపడతాయని ఆయన చెప్పారు. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం ముగింపు పలికిందని, సుదీర్ఘకాలం ఈ ఉద్యమాన్ని నడిపిన మందకృష్ణ మాదిగకు ఆ క్రెడిట్ దక్కుతుంది అని చెప్పారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మోతుకు పెల్లి నరసింహులు పోరాటం కూడా స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. అలాగే మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణ ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందనీయుడని ఆయన చెప్పారు. వర్గీకరణ గ్రహణం వీడినందున ఇక నుంచి మాదిగల ఇళ్లల్లో వెలుగులు నిండాలని, అన్ని దాంట్లో మనం ఉండాలని, భవిష్యత్తులో మరింత రాణించాలని ఆయన ఆకాంక్షించారు. మాదిగలు విద్యకు దూరమవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల మాదిగలు తమ పిల్లలను తప్పకుండా చదివించాలని, విద్యలో రాణిస్తేనే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని ఆయన చెప్పారు.

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ

జాతీయ ఉద్యమంలో మాదిగల పాత్ర ఘనమైనదన్నారు. మాదిగ జాతి మహోన్నతమైన జాతి అని ఆయన పేర్కొన్నారు.దేశ సైనికులకు చెప్పులు కుట్టిన ఘనత మా జాతికే దక్కిందని ఆయన గర్వంగా చెప్పారు. గతంలో పోలియోకు మందు ఇచ్చిన జాతి కూడా మాదేనని చెప్పారు. వర్గీకరణలో కూడా మన జాతి ముందుందని ఆయన చెప్పారు. ప్రజాపాలన లో కూడా మనం ఎవరికీ తక్కువ కాదన్నారు.

జగ్జీవన్ రామ్ పోరాటం చేయడం వలనే మన దేశంలో రిజర్వేషన్లు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పాలనలోని దళితులకు మేలు జరిగిందని, అప్పుడు ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే , మళ్లీ ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి దళితులతోపాటు నిరు పేదలకు ఇల్లు ఇస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

అందుకే రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. మాదిగ జాతికి న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేసిందని ఆయన చెప్పారు.మన మంత్రులు, ఎమ్మెల్యేల సహకారం వల్లనే వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మెల్యే మందుల సామెల్ చెప్పారు. మాదిగల డిమాండ్ మేరకే లక్ష్మణ్ కుమార్ కు మంత్రివర్గ విస్తరణలో ప్రాతినిధ్యం లభించిందని ఆయన చెప్పారు.వర్గీకరణ తోనే సంబరపడకూడదన్నారు. ఈ విషయమై హైదరాబాద్ లో 10 లక్షల మంది మాదిగలతో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి అన్ని జిల్లా నుంచి మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. సామాజిక న్యాయం అందించడం బీజేపి వల్ల ససేమిరా సాధ్యం కాదని ఆయన విస్పష్టం చేశారు. గొడ్డు కూర తినద్దని, మా ఆహారపు అలవాట్లు, ఆచార వ్యవహారాలు,మాట,యాసలపై ఆంక్షలు విధించడానికి వారికి హక్కు ఎక్కడిదని ఆయన సూటిగా ప్రశ్నించారు. మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయాలపై కలిసికట్టుగా పోరాడవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ చింతకింది ఖాసీం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



## ఛాన్సు లేకపోయినా శ్రీలీల అదే క్రేజ్!


గుంటూరు కారం- తర్వాత శ్రీలీలకు హీరోయిన్ గా మరో హిట్ లేదు. అటుపై రిలీజ్ అయిన -రాబిన్ హుడ్-తో వైఫల్యం తప్పలేదు. పుష్ప-2లో కిసిక్ పాటతో పాన్ ఇండియాలో ఫేమస్ అయింది. ఈ క్రేజ్ తోనే అమ్మడు టాలీవుడ్ లో ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుంది. చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు లేకపోయినా క్రేజీ బ్యూటీ వైరల్ అవుతుందంటే కారణం కిసిక్ సాంగ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మాస్ జాతర ఉస్తాద్ భగంత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు మినహా కొత్త అవకాశాలు అమ్మడికి రాలేదు. వచ్చిన అవకాశాలను కాదనుకుంటుంది. అయితే అమ్మడు మనసంతా బాలీవుడ్ పై ఉంది. ఇప్ప టికే అక్కడ కొన్ని సినిమాలకు కమిట్ అయింది. ఆషికి-3 సహా మరో చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళ్ లోనూ కొన్ని కథలు విన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి సొంత భాషలో వచ్చిన లెనిన్ అవకాశాన్ని ఎందుకు వదులుకున్నట్లు? అంటే సరైన కారణం మాత్రం బయటకు రాలేదు. డేట్లు సర్దుబాటు కాక వదులుకున్నట్లు ఓ వైపు ప్రచారం జరుగుతుంటే శ్రీలీల తల్లి బాలీ వుడ్ సినిమాలు చేయాల్సిందిగా ఒత్తిడి తెస్తుందనే వార్త వినిపిస్తుంది. తెలుగు కంటే ఇతర భాషలే ఉత్త మంగా మామ్ భావిస్తోందట. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. సాధారణంగా ఓ నటి సొంత భాషలో వస్తోన్న అవకాశాలు వదిలేసి ఇతర భాషలకు వెళ్తే నెగిటివిటీ స్ప్రెడ్ అవుతుంది. కానీ శ్రీలీల విషయంలో ఎలాంటి నెగిటిటీ తెరపైకి రాలేదు. ఆరకంగా శ్రీలీలకు పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ఫ్యాన్ బేస్ ఉన్న సంగతి తెలిసిందే.

## దీపికా మొదటి తెలుగు సినిమా కల్కి కాదట



ఇప్పుడు ఎక్కడ విన్నా దీపికా పదుకొణె పేరే. గత కొంతకాలంగా ఆమె పేరు తెగ వినిపిస్తోంది. వర్కింగ్ అవర్స్, రెమ్యూనరేషన్ విషయంలో ఓ భారీ ప్రాజెక్టును వదులుకున్న దీపికా పదుకొణె ఇండస్ట్రీలోకి రాకముందు మోడలింగ్ లో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే మోడలింగ్ కంటే ముందే దీపికా బ్యాడ్మింటన్ ప్లేయర్ అని చాలా తక్కువ మందికే తెలుసు. దీపికా తండ్రి ప్రకాష్ పదుకొణె ఇండియా తరపున బ్యాడ్మింటన్ ఆడి దేశానికి ఎంతో సేవ చేశారు. తండ్రి ఇన్ఫ్లుయెన్స్ తో మొదట బ్యాడ్మింటన్ ఆడిన దీపికా స్టేట్ లెవెల్ కాంపిటీషన్స్ వరకు పార్టిసిపేట్ చేశారు. కానీ తర్వాత మోడలింగ్, సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్ తో బ్యాడ్మింటన్ ను వదిలేసి యాక్టింగ్ వైపు అడుగులేసిన దీపికా సినీ కెరీర్ ఐశ్వర్య అనే సినిమాతో మొదలైంది.

ఆ తర్వాత ఎన్నో సినిమాలు చేసిన దీపికా కల్కి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంటరయ్యారు. అయితే దీపికా టాలీవుడ్ ఎంట్రీ ఎప్పుడో జరగాల్సింది. జయంత్ సి. పరాన్జీ తీసిన ఓ యూత్‌ఫుల్ లవ్ స్టోరీలో దీపికా ఓ స్పెషల్ సాంగ్ చేశారు. కానీ ఆ మూవీ ఇప్పటికీ రిలీజవక పోవడంతో ఆమె టాలీవుడ్ డెబ్యూ కల్కితో జరిగింది. కల్కితో ఎంట్రీ ఇచ్చిన దీపికా చేతిలో ఇప్పుడు కల్కి2తో పాటూ అల్లు అర్జున్- అట్లీ కాంబోలో తెరకెక్కబోతున్న మరో తెలుగు సినిమా కూడా ఉంది.



## రాజమౌళి కోసం ఒడిశా నృత్యం

రాజమౌళి సినిమా అంటేనే ప్రత్యేకతల సమాహారం. ఇతరుల చిత్రాల్లో కనిపించని ఏదో ఒక మ్యాజిక్ రాజమౌళి సినిమాల్లో ఉ ంటుంది. అందుకే ఆయన సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా అంత క్రేజ్. ప్రస్తుతం ఆయన మహేష్‌బాబుతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. '%జూవీదీ%29' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా రెండో షెడ్యూల్ ఒడిశా హిల్స్‌పై జరిగిన విషయం తెలిసిందే. అక్కడ షూటింగ్ జరపడానికి బలమైన కారణమే ఉందట.

తాజా సమాచారం ప్రకారం ఒడిశా నేపథ్యం ఈ కథలో కీలకమట. అందుకే.. అక్కడ పేరెన్నికగన్న 'మయూర్ భంజ్ ఛౌ' అనే నృత్యాన్ని నేర్చుకోవాల్సిందిగా ప్రియాంక చోప్రాకి ఆర్డర్ పాస్ చేశారట రాజమౌళి. దాంతో ఈ నృత్యంలో ప్రసిద్ధి చెందిన ఒడిశా కళాకారుడు విక్కీ భర్తయ ఆధ్వర్యంలో ప్రియాంక చోప్రా ఈ నృత్యాన్ని అభ్యసించారు. మూడు విభిన్న రీతుల్లో ఈ నృత్యం ఉంటుందని సమాచారం. ఈ నృత్యం కథలో కీలకంగా ఉంటుందట.

ప్రియాంకకు నృత్యం నేర్పిన భర్తయా రీసెంట్‌గా ఈ విషయాన్ని ప్రస్తావించారు. 'ప్రియాంకకు నృత్యం నేర్పడం గొప్ప అనుభవం. నృత్యాన్ని అభ్యసించడంలో ఆమె చూపించిన ఆసక్తి నిజంగా స్ఫూర్తిదాయకం. పెద్ద హీరోయిన్‌ని అన్న భావన తనలో ఎక్కడా కనిపించలేదు. ఈ ప్రతిష్టాత్మక ప్రయాణంలో నేనూ భాగం అయినందుకు సంతోషిస్తున్నా' అని తెలిపారు. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో సాగే ట్రజర్ హంట్ మూవీ ఇదని ఇప్పటివరకూ వార్తలొచ్చాయి. ఇప్పుడేమో ఒడిశా నేపథ్యం అంటున్నారు. మరి వీటిలో నిజం రాజమౌళికే తెలియాలి.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com